సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
గురువారం, 12 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 164
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో

మిగతా 2 లో..




## యూపీఐ లావాదేవీలపై సర్‌ఛార్జీ విధించం

ఛార్జీలు విధిస్తున్నారంటూ మీడియా కథనాలు తోసిపుచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ,జూన్11(సాక్ష్యం): యూపీఐ లావాదేవీల పై ఎటువంటి ఛార్జీలు విధించబోమని కేంద్రం తెలిపింది. ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీల ను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు- ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై కేంద్రం

మిగతా 2 లో..

# లైఫ్ లైన్ కాళేశ్వరం

## కేబినెట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం, స్థల మార్పు
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కేసీఆర్
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాలపాటు కేసీఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ



హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోస్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట

మిగతా 2 లో..



## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కేసీఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా.. సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కేసీఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కేసీఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేసీఆర్ నిబద్ధ రాజకీయనేత: హరీష్ రావు

హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

మిగతా 2 లో..



# నేడు మ్రోగనున్న బడి గంట

- పుస్తకాలు,బ్యాగుల కొనుగోళ్లలో నిమగ్నమైన తల్లిదండ్రులు
- పాత టిఫిన్ బాక్స్ ల శుభ్రత
- దుమ్ము దులిపి సిద్ధం చేస్తున్న పాఠశాల తరగతి గదులు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ( జూన్11): వేసవి కాల విరామం తర్వాత నేడు బడిగంట మోగనుంది. సుమారు 50 రోజుల తర్వాత మళ్లీ విద్యార్థులు, ఉ పాధ్యాయులు, తల్లిదండ్రులు తమ విరామానికి స్వస్తి పలికి పుస్తకాల బ్యాగులు మూసేందుకు విద్యార్థులుసంసిద్ధమవుతున్నారు . విరామం తర్వాత నేడు ప్రారంభం కానున్న పాఠశాలల

మిగతా 4 లో..



## సర్కార్ బడుల్లోనూ ఎల్‌కేజి చదువులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం

మిగతా 3 లో..

## ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులు వందకోట్ల మాటే

విల్లాలు, ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి

### ఎసిబి సోదాల్లో భారీగా బయటపడ్డ ఆస్తులు

హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసం, కార్యాలయం, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించారు. కళ్లు చెదిరిపోయేలా ఆస్తులు ఉన్నట్లు తేలింది. శ్రీధర్ తన పదవిని అడ్డం పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు




కూడబెట్టినట్టు ఏసీబీ నిర్ధరించింది. దీంతో నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు.

మిగతా 3 లో..

# కాంగ్రెస్‌లోకి నో ఎంట్రీ

## నేను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కేసీఆర్‌ను రానివ్వను

- కాళేశ్వరంపై అసలు విషయాలు బయటపెడతా
- తెలంగాణకు ప్రథమ శత్రువు కేసీఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్‌రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ,జూన్11(సాక్ష్యం): తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని

మిగతా 2 లో..

# ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు

అడ్లూరికి సంక్షేమం, శ్రీహరికి క్రీడలు, యువజనం



హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశు సంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

మిగతా 3 లో..

# ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

- దాదాపు 9 గంటల పాటు అధికారుల ప్రశ్నలు
- తెలియదు.. జ్ఞాపకం లేదంటూ సమాధానం
- 14న మరోమారు విచారణకు రావాలని ఆదేశం



హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. ప్రభాకర్ రావును 9 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. జూన్ 14న మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించారు. నేడు సుదీర్ఘంగా ప్రభాకర్ రావుని సిట్ ప్రశ్నించింది. చాలా ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానాలను దాటవేశారు. కొన్ని ప్రశ్నలకు అధికారికం, వ్యక్తిగతం అంటూ సమాధానాలు ఇచ్చారు. ఇంకొన్ని వాటికి అయితే తెలీదు, గుర్తులేదు అంటూ ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చారు. కొంత సమాచారాన్ని ధ్రువీకరించలేను అంటూ సిట్ అధికారులతో చెప్పారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 14న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులను కలిపి సిట్ విచారించనునట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రభాకర్ రావు నుంచి సిట్ స్వాధీనం చేసుకోలేదు. అయితే కొన్నింటికి

మిగతా 3 లో..

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

**గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు**

హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్ధనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని,

మిగతా 3 లో..

# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

- రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి
- గాయని మంగ్లీపై కేసు నమోదు
- ఒకరు గంజాయి సేవించినట్లు గుర్తింపు
- పార్టీకి పిలిస్తే వెళ్ళానని చెప్పిన నటి దివి



రంగారెడ్డి,జూన్11(సాక్ష్యం): సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా

మిగతా 3 లో..

# సంపాదకీయం

## అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్ధతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు..అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.

# లైఫ్ లైన్ కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి..

హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ ఆనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

మొదటిపేజీ తరువాయి..

కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన



జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు. తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

# కాంగ్రెస్‌లోకి నో ఎంట్రీ

మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన




నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు



### ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం

### కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు

### తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

### ఎంతటివారున్నా వదిలేది లేదన్న మంత్రి

ములుగు,జూన్11(సాక్ష్యం): గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

మొదటిపేజీ తరువాయి..

అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## యూపీఐ లావాదేవీలపై సర్‌ఛార్జీ విధించం

మొదటిపేజీ తరువాయి..

స్పందించింది. అవన్నీ ఊహాగానాలే అంటూ కొట్టి పారేసింది. అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయంటూ పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతో వీటికి సహకరించాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోందంటూ వార్తలు వచ్చాయి. వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నాయని, యూపీఐ ద్వారా రూ.3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో కేంద్రం ఉందనేది ఆ వార్తల సారాంశం. బ్యాంకులు, ఫిన్టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ కేంద్రం ఖండించింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ వసూలు చేస్తారంటూ వచ్చిన వార్తలు పూర్తి ఊహాజనితమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రచారం తప్పుదారి పట్టించేదిగా ఉందని తెలిపింది. నిరాధారమైన, సంచలనం సృష్టించే ఊహాగానాలు పౌరుల్లో అనవసరమైన అనిశ్చితి, భయాందోళనలకు కారణమవుతాయంటూ ఎక్స్‌లో పేర్కొంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపింది. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులు వందకోట్ల మాటే

మొదటిపేజీ తరువాయి..

వీటి విలువ కోట్లల్లో ఉంటుంది. తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేటలో ప్లాట్, కరీంనగర్‌లో 3 ఓపెన్ ప్లాట్లు-, అమీర్‌పేటలో వాణిజ్య భవనం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 3 ఇండిపెండెంట్ హౌస్‌లు, అతనికి సంబంధించి 16 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 19 ఓపెన్ ప్లాట్‌లు ఉన్నట్టు తేలింది. బహిరంగ మార్కెట్‌లో ఈ ఆస్తుల విలువ రూ.వందల కోట్లు- ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకులో భారీగా నగదు నిల్వలు తనిఖీల్లో బయటపడ్డాయి. మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. శ్రీధర్ ఎస్‌ఆర్‌ఎస్పీ డివిజన్-8లో ఈఈగా పని చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.



# ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

మొదటిపేజీ తరువాయి..

రాత పూర్వకంగా సమాధానాలు తీసుకుంది. జూన్ 9న ప్రభాకర్ రావు సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు విచారించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందు ఉంచి ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన వాడిన అధికారిక, అనధికారిక సెల్‌ఫోన్లను తమకు అప్పగించాలని సిట్ అధికారులు మొదటిరోజు ఆదేశించారు. సెల్‌ఫోన్లతో పాటు– ల్యాప్‌టాప్, మ్యాక్ నోట్‌బుక్‌లను సైతం తీసుకురావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్నారు. కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో జూన్ 8న రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు– తెలుస్తోంది.



# ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

మొదటిపేజీ తరువాయి..

చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు– తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు– సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని



నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

# సర్కార్ బడుల్లోనూ ఎల్‌కేజీ చదువులు

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశించింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులు చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.


**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://csbegold.auctiontiger.net on 21st June, 2025 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.

| S. No. | Account Name | Client ID | No.of Acc. | Bal. Outstanding as on 10/06/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **KUKATPALLY** | | | | |
| 1 | Akumalla Venkataramana Chari | 2793028 | 003 | 5,40,404.50 | 125.30 |
| 2 | Boda Laxmi | 4865606 | 001 | 95,579.00 | 25.00 |
| 3 | Urla Hemalatha | 8118927 | 001 | 3,53,735.50 | 74.00 |
| 4 | Yeligindala Anand Sekhar | 8167600 | 002 | 1,27,993.00 | 26.30 |
| | **A S RAO NAGAR** | | | | |
| 5 | Gandhamalla Karunakar | 4970571 | 001 | 29,689.00 | 5.10 |
| | **UPPAL** | | | | |
| 6 | Vajrapu Vijaya Kumar | 4771303 | 001 | 29,788.50 | 5.10 |
| 7 | Kotha Venkatesh Goud | 7664233 | 001 | 7,93,454.50 | 160.00 |
| 8 | Rapaka Ramesh | 7665280 | 001 | 11,37,619.50 | 233.80 |
| 9 | Thangoppula Mahesh Babu | 7710916 | 001 | 2,32,378.00 | 39.90 |
| 10 | Koda Divya Sree | 7785586 | 003 | 7,03,885.00 | 123.20 |
| | **WARRANGAL** | | | | |
| 11 | Kolanupaka Ramu | 4450633 | 001 | 1,01,721.00 | 20.20 |
| 12 | Kamishetti Latha | 4512148 | 001 | 1,32,942.50 | 29.00 |
| 13 | Bussa Praveen | 4695824 | 001 | 1,95,771.50 | 43.10 |
| 14 | Abhishek Gajjala | 4716102 | 002 | 1,84,466.50 | 33.10 |
| 15 | Md Jaleel Pasha | 4964880 | 001 | 1,20,997.00 | 21.50 |
| 16 | Ramakrishna Adepu | 4969704 | 001 | 1,04,426.50 | 18.50 |
| 17 | Laxmi Patnam | 4971356 | 001 | 1,80,335.89 | 31.70 |
| 18 | Sompelli Premalatha | 4972476 | 001 | 1,25,799.00 | 26.50 |
| 19 | Shiva Sangi | 4974108 | 001 | 1,77,719.50 | 32.90 |
| 20 | Jakkula Pramodh Mahajan | 7370895 | 001 | 13,78,747.50 | 272.40 |
| 21 | Nagula Manjula | 7480189 | 001 | 5,60,320.50 | 108.00 |
| 22 | Akutota Kranthi Kumar | 7687727 | 001 | 2,30,656.00 | 40.50 |
| 23 | Thopucharla Amaravathi | 7688269 | 002 | 2,04,645.00 | 42.80 |
| 24 | Regarla Rajamouli | 7690644 | 002 | 9,28,203.00 | 171.10 |
| 25 | Challa Sravani | 7870732 | 004 | 8,40,199.00 | 148.30 |
| 26 | Eda Shobha Rani | 7887549 | 002 | 23,50,400.40 | 403.00 |
| 27 | Mondrati Sreenivas | 7958347 | 001 | 2,78,574.00 | 50.20 |
| 28 | Bhukya Sammaiah | 8150478 | 001 | 3,85,365.00 | 67.40 |
| 29 | Guduru Uma | 8169893 | 001 | 4,50,265.00 | 79.30 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://csbegold.auctiontiger.net.

**Telangana | 12.06.2025** **Sd/- Authorized Officer, CSB Bank**



**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీ బాలరాజ్ గుడాల S/o శ్రీ గుడాల శోభిత రాజు,** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్–పల్లి మండలము, కూకట్ పల్లి గ్రామంలోగల బాలకృష్ణ నగర్ లోని సర్వే నం. 499 లో గల ప్లాట్ నం. 112 భాగం, పై నిర్మించిన ఇంటి నెం. 4-35-536/1 యొక్క విస్తీర్ణం 150 చదరపు గజాములు, మరియు దీని యొక్క సరిహద్దులు తూర్పున: ప్లాట్ నం. 115, పడమర: 25' రోడు, ఉత్తరం: ప్లాట్ నం. 112 భాగం, దక్షిణంలో : ప్లాట్ నం. 113,, పై ఋణం పొందుటకు, కూకట్–పల్లి కు చెందిన పైలు నెంబర్ 7001040008190 కలిగిన దానిని LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నాకు అప్పగించినదని యావద్మంది ప్రజలకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో (1) 16.05.2008 తేదీతో కలిగిన గిఫ్ట్ డీడ్ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 2512/2008, (ఇచ్చినవారు: **శ్రీమతి జి. శోభిత రాజు,** మరియు తీసుకున్న వారు: **శ్రీ జి. లక్ష్మి),** రిజిస్ట్రర్డ్ ఆఫీస్ కూకట్–పల్లి లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంటు యొక్క సర్టిఫైడ్ కాపీ ఒక్కటి ఉన్నది. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియ వచ్చినది. డాక్యుమెంటును అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందు మూలముగా హెచ్చరించ బడియున్నారు. ఎవరైన వ్యక్తి/ వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మా రెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
(LIC HFL కోడ్ HY-VNA-00001)
ఇంటి నం. 11- 13- 194/1/4,
ప్లాట్ నం.5, రోడ్ నం.3, గ్రీన్ హిల్స్ కాలనీ,
కొత్తపేట, రంగారెడ్డి జిల్లా – 500035
ఫోన్ నం. 6301426732


# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో 10 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా ఒకరు గంజాయి సేవించినట్లు– తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగ్లీతోపాటు ఆమె మేనేజర్ దున్నె మేఘరాజ్, అతని స్నేహితుడు దామోదర్‌రెడ్డి (గంజాయి సేవించిన వ్యక్తి), రిసార్ట్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ పార్టీలో 6 ఖాళీ మద్యం సీసాలతో పాటు– 4 ఫుల్ బాటిళ్ల మద్యం లభ్యమయ్యాయని తెలిపారు. ఈ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి



ఎలాంటి అనుమతి లేదని, విదేశీ మద్యం బాటిళ్లు తీసుకొచ్చారన్న ప్రచారంలో నిజం లేదని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి సేవించిన వ్యక్తి దామోదర్ కూడా ఈ పార్టీలో తీసుకోలేదని, అంతకుముందు గంజాయి తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ పార్టీలో సౌండ్ అండ్ పొల్యూషన్, ఎక్సైజ్ పర్మిషన్, ఈవెంట్ పర్మిషన్ లేవని పోలీసులు తెలిపారు. పక్కా సమాచారంతో పార్టీపై దాడి చేసిన పోలీసులు పార్టీకి హాజరైన వారిలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ పార్టీకి బిగ్‌బాస్ ఫేమ్, నటి దివి వైద్య కూడా హాజరయ్యారు. దీంతో ఆమె పేరు కూడా ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అయితే తాజాగా ఈ విషయంపై దివి స్పందించారు. ఫ్రెండ్ బర్త్‌డే పార్టీకి పిలిస్తే వెళ్లాను కానీ, అక్కడ జరిగిన దానికి తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె పేర్కొంది. తాను నిజంగా తప్పు చేసుంటే ఆ మేరకు సాక్ష్యాలు ఉంటే.. తన ఫోటో వేయండని స్పష్టం చేసింది. కానీ, ఎలాంటి సాక్ష్యం లేకుండా తన ఫోటో వాడి నెగెటివ్ ప్రచారం చేస్తుంటే.. తన కెరీర్‌కు ఇబ్బంది కలుగుతుందని అంది.ఎంతో కష్టపడి ఇంతదూరం వచ్చాను. ఆ అమ్మాయి నా ఫ్రెండ్ బర్త్‌డే కాబట్టి వెళ్లాను. అక్కడ జరిగిన పరిస్థితులకు నేను కారణం అన్నట్లు–గా నా ఫోటో వేస్తున్నారు. మీ ఫ్రెండ్ పుట్టినరోజులో ఏదైనా పొరపాటు– జరిగితే మీరు బాధ్యత తీసుకుంటారా? కాదు కదా.. దయచేసి నా ఫోటోలు వాడకండి. నాకు ఇబ్బంది అవుతుంది అంటూ దివి ఆడియో విడుదల చేసింది. మంగ్లీ బర్త్‌డే పార్టీకి వెళ్లానే తప్ప అక్కడ జరిగిన పరిణామాలకు, తనకు ఎటు–వంటి సంబంధం లేదని దివి స్పష్టం చేసింది.


यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम **Union Bank of India** A Government of India Undertaking

**బహిరంగ ప్రకటన - లాస్ ఆఫ్ డాక్యుమెంట్**

డాక్యుమెంట్ నంబర్ 8045 ఆఫ్ 2001 గా నమోదు చేయబడిన సేల్ డీడ్ దాని యజమాని శ్రీ వేములపల్లి సాంబశివరావు ద్వారా బ్యాంకులో డిపాజిట్ చేయబడిన కింది ఆస్తికి సంబంధించి పోగొట్టు కోవడం/ గుర్తించలేని విధంగా ఉందని ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ఆ సేల్ డీడ్‌ను కనుగొన్న మరియు దానిని స్వాధీనం చేసుకున్న / కస్టడీలో ఉన్న ఏ వ్యక్తి లేదా వ్యక్తులు అయినా దయచేసి దానిని దిగువ సంతకందారుకు తిరిగి ఇవ్వవచ్చు. అదేవిధంగా, ఆ ఆస్తి లేదా దానిలో ఏదైనా భాగంపై ఏదైనా హక్కు, టైటిల్ లేదా ఆసక్తి ఉన్న లేదా కలిగి ఉన్న వ్యక్తి లేదా వ్యక్తులు ఈ తేదీ నుండి 15 రోజులలోపు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సదాశివనగర్ - కామారెడ్డి 503145 వద్ద లిఖితపూర్వకంగా దిగువ సంతకందారుకు తెలియ జేయవచ్చు. లేకుంటే అటువంటి క్లెయిమ్ ఏదైనా ఉంటే, దానిని రద్దు చేసినట్లుగాపరిగణించడం జరుగుతుంది.

**ఆస్తి షెడ్యూల్**

సర్వే: 6 హౌస్: 4-4-153 ఫ్లాట్ నెం. 16, III అంతస్తు విస్తీర్ణం: 50 చదరపు గజాలు కొరిటెపాడు, గుంటూరు. సరిహద్దులు ఉత్తరం: రోడ్డు, దక్షిణం: Prop ఆఫ్ ఎన్ సాంబశివ రావు, తూర్పు: Prop ఆఫ్ రామదాసు, పశ్చిమం: Prop ఆఫ్ ఎన్ శ్రీరాములు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,**
**సదాశివనగర్ బ్రాంచ్**



Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
ఇం. నెం.15-8-1105, 1వ అంతస్తు, వరదయ్య నగర్, మమత హాస్పిటల్ రోడ్, ఖమ్మం-507002, Ph: 08742-298955, సెల్ నెం.7625079213.
E-mail:khammam@canfinhomes.com, Web.www.canfinhomes.com

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**
**అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **18-07-2025న** ఇ-వేలం నిర్వహించడం ద్వారా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు **కామ సంపత్ కుమార్ S/o కామ సరవయ్య మరియు కామ స్రవంతి W/o కామ సంపత్‌కుమార్** చెల్లించాల్సిన **రూ.29,93,472/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల తొంబై మూడు వేల నాలుగు వందల డెబ్బై రెండు మాత్రమే) 11-06-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి రికవరీ కోసం ఇ-వేలం నిర్వహించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. రిజర్వ్ ధర **రూ.25,10,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల పది వేలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ.2,51,000/- (రూపాయలు రెండు లక్షల యాభై ఒక వేలు మాత్రమే)**

**స్థిరాస్తి సంక్షిప్త వివరణ**

ఖమ్మం జిల్లా, ముదిగొండ, బుల్లెట్ బాబు వెంచర్, ఎస్‌బిఐ వెనకవైపు ఉన్న ఇం.నం. 4-298/6, ఆర్‌ఎస్ నం. 33/ఎఎ, ప్లాట్ నం. 9లోని విస్తీర్ణం 128-33 చ.గజాలు 107-30 చ.మీటర్లకు సమానమైన ఆస్తి మొత్తం **తూర్పు:** ప్లాట్ నం.10, **పడమర:** ప్లాట్ నం.8, **ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** వెంపటి సరస్వతి ల్యాండ్

**ఎన్‌కంబ్రెన్స్ ఏదైనా : నిల్**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ **https://www.canfinhomes.com/SearchAuction.aspxలో** అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.bankeauctionwizard.com**

తేది: 12-06-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెన్ ఫిన్ హోమ్స్ లి.



**ICICI Home Finance** | **కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**

**బ్రాంచి ఆఫీస్:** సుప్రియ టవర్స్, మొదటి అంతస్తు, డి.నం.5-37-155, 4/15 బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, అటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు రిజర్వ్ ధర (దయచేసి క్రింద పట్టిక చూడండి)కు కొనుగోలు చేయడానికి రూ. 13,50,000 ఆఫర్‌తో ICICI HFCని సంప్రదించారు . ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | పెరుక ప్రసున్న (రుణగ్రహీత) పెరుక విజయలక్ష్మి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHDSK00001360502 | ఫ్లాట్ నం. 302, మూడవ అంతస్తు, లక్ష్మీ నివాస్, మున్సిపల్ నం. 1-11-110/98/1, శ్యాంలాల్ బిల్డింగ్ బేగంపేట్ హైదరాబాద్ | రూ. **18,87,006/- జూన్** 10, 2025 | రూ. 17,00,000/- / రూ. 1,70,000/- | జూన్ 20, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 27, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 26, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 2. | తిరుపతి బొడిగె (రుణగ్రహీత) బొడిగె భూమక్క (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHHEC00001562736 | హెచ్.నం. 2-3-602/3/22wp, ప్లాట్ నం.22 వెస్టన్ పార్ట్, సర్వే నం. 101/11, సాయినగర్ కాలనీ, నాగోల్ విలేజ్, ఉప్పల్ రెవెన్యూ మండలం, జిహెచ్ఎంసి ఎల్‌బి నగర్ సర్కిల్ క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. | రూ. **1,74,68,770/- జూన్** 10, 2025 | రూ. 1,47,00,000/- / రూ. 14,70,000/- | జూన్ 20, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 27, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 26, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | బోధనంపాటి రామారావు (రుణగ్రహీత) బోధనంపాటి రమణ (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHGTR00001391055 | గురజాల గ్రామం, గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద వార్డ్ నం.7, డోర్ నం. 7-124 కలిగిన ఇల్లు | రూ. **15,10,891/- జూన్** 03, 2025 | రూ. 8,00,000/- / రూ. 80,000/- | జూన్ 20, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 27, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 26, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 4. | అంకం రామచంద్రా రావు (రుణగ్రహీత) జిడుగు శ్రీలక్ష్మి, జిడుగు చిన కోటేశ్వర రావు (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHGTR00001465100 | డోర్ నం. 20-36-23, అసెస్‌మెంట్ నం. 1028008389, ఆర్ ఎస్ నం. 696, టిఎస్ నం. 503, బ్లాక్ నం. 13, వార్డ్ నం.7, తెనాలి మున్సిపల్ ఏరియా, తెనాలి సబ్-జిల్లా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ | రూ. **64,49,131/- జూన్** 03, 2025 | రూ. 26,00,000/- / రూ. 2,60,000/- | జూన్ 20, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 27, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 26, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జూన్ 26, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జూన్ 26, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లను సమర్పించమని సాధారణ ప్రజలను కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు ICICI HFCకి అందకపోతే, తనఖా పెట్టిన ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8) r/w రూల్ 9 (1) ప్రకారం సదరు ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.
తనిఖీ, అమ్మకం నిబంధనలు మరియు షరతులు లేదా బిడ్‌ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : జూన్ 12, 2025 **అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
ప్రదేశం : హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, గుంటూరు CIN Number:- U65922MH1999PLC120106


# అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

మొదటిపేజీ తరువాయి..

రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది.


Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నెం. 2, మొదటి అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074, ఫోన్ నెం.: 040-49501072/7625079163,
ఇ-మెయిల్: lbnagar@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**అనుబంధము-4-ఎ (రూల్ 9(1)లోని నిబంధలను చూడుము)**
**స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) సదుపాయముల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ–వేలం అమ్మకంపు ప్రకటన.**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎల్‌బి నగర్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనము చేసుకొని **శ్రీమతి సింగంపల్లి సావిత్రి భర్త శ్రీ సింగంపల్లి సత్యనారాయణ మరియు శ్రీ సింగంపల్లి సత్యనారాయణ తండ్రి ఎస్. కృష్ణ మూర్తి** ల నుండి కెన్ ఫిన్ లిమిటెడ్ వారికి రావలసిన బకాయి మొత్తం **తేది: 11.06.2025** నాటికి **రూ. 36,22,365/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల అరవై ఐదు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే", "ఎక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **తేది: 28.06.2025**న ఇ-వేలము ద్వారా విక్రయించబడును. **రిజర్వు ధర: రూ. 24,40,000/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నలభై వేలు మాత్రమే) మరియు బయానా: రూ. 2,44,000/- (రూపాయలు రెండు లక్షల నలభై నాలుగు వేలు మాత్రమే)**

**తనఖాపెట్టిన ఆస్తి యొక్క షెడ్యూల్**

ఎస్ఆర్ఓ కీసర క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర, దమ్మాయిగూడ మున్సిపాలిటీ క్రింద, కుందన్‌పల్లి వద్ద "కె.ఎస్.ఆర్. టౌన్‌షిప్"లోని సర్వే నెంలు. 141(పి), 142(పి), 144(పి), 145(పి), 146, 147, 148(పి), 149(పి), 156(పి), 157 మరియు 158(పి)లలో (534.00 చ॥గ॥లలోనిది) 26.00 చ॥గ॥లు లేదా 21.73 చ॥మీ॥ల అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 226 మరియు 227లోని జెకెవి-కెఎస్ఆర్ ఆర్కేడ్ నందు 800.00 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కామన్ ఏరియాలతో కలుపుకొని మరియు 50.00 చ॥అ॥ల టూ వీలర్ పార్కింగ్ గల 5వ అంతస్తులోని సగం పూర్తైన ఫ్లాట్‌నెం. 504 యావదాస్తి. **స్థలం సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 225, పడమర: ప్లాట్ నెం. 228, ఉత్తరం: ప్లాట్ నెంలు. 223 మరియు 234, దక్షిణం: 40' అడుగుల వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: 6 అడుగుల కామన్ ప్యాసేజ్/ప్రవేశద్వారం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 503, దక్షిణం: ఖాళీ ప్రదేశం.

**తాకట్టు ఋణభారాలు: లేవు**

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనలు అధికారిక వెబ్‌సైట్ ఎన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద లభించును. www.bankeauctionwizard.com లింకును రెఫర్ చేయండి.

**తేది: 12.06.2025, ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్)** **సం/– అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**



Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నెం. 2, మొదటి అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074, ఫోన్ నెం.: 040-49501072/7625079163,
ఇ-మెయిల్: lbnagar@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**అనుబంధము-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధలను చూడుము) స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) సదుపాయముల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకంపు ప్రకటన.**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎల్‌బి నగర్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని డిమాండ్ నోటీసులోని సంబంధిత తేదీల నాటికి సంబంధిత రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి కెన్ ఫిన్ లిమిటెడ్ వారికి రావలసిన దిగువ తెలియజేయబడిన బకాయి మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే", "ఎక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **తేది: 16.07.2025**న ఇ–వేలము ద్వారా విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | డిమాండ్ నోటీసు తేది | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం | రిజర్వు ధర | బయానా | స్వాధీనతా రకం | ఆస్తి వివరణ |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి జె మాలతి భర్త జె శేఖర్ మరియు శ్రీ జె శేఖర్ తండ్రి అల్లాజి | 06.11.2024 | రూ. 34,26,199/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఇరవై ఆరు వేల నూట తొంభై తొమ్మిది మాత్రమే) | రూ. 33,40,000/- (రూపాయలు ముప్పై మూడు లక్షల నలభై వేలు మాత్రమే) | రూ. 3,34,000/- (రూపాయలు మూడు లక్షల ముప్పై నాలుగు వేలు మాత్రమే) | భౌతికముగా | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనస్థలీపురం, తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, తుర్కయాంజల్ గ్రా॥ వద్ద "శ్రీ సాయి హోమ్స్"లోని సర్వే నెంలు. 4,5,6, 6/డి, 6/ఇ, 7/సి మరియు 7/డి లలో (మొత్తం భూమి విస్తీర్ణము 913.69 చ॥గ॥లలోనిది) 35 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 71 పడమటి భాగము, 72 పడమటి భాగము, 73 పడమటి భాగము మరియు 74 ఉత్తర-పడమటి భాగములలోని ఎస్ఎస్‌బి రెసిడెన్సీ-1 నందు 1025 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలుపుకొని)తో నిర్మించబడిన 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 206లో గల ఇం.నెం. 7-90/బి1/206 (పిటిఐఎన్ నెం. 1200903077) యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 205, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 74 దక్షిణం-పడమటి భాగము, తూర్పు: ప్లాట్ నెం. 71 తూర్పు భాగము, ప్లాట్‌నెం. 72 తూర్పు భాగము, ప్లాట్ నెం. 73 తూర్పు భాగము మరియు ప్లాట్ నెం. 74 ఉత్తరం-తూర్పు భాగము, పడమర: పొరుగువారి భూమి. **తాకట్టు ఋణభారాలు: లేవు** |
| 2 | శ్రీమతి యామ సంధ్య భర్త యామ మోహన్ మరియు శ్రీ యామ మోహన్ తండ్రి యామ పెద్ద ఎల్లయ్య | 04.03.2025 | రూ. 26,87,170/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నూట డెబ్బై మాత్రమే) | రూ. 32,10,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షల పది వేలు మాత్రమే) | రూ. 3,21,000/- (రూపాయలు మూడు లక్షల ఇరవై ఒక్క వేలు మాత్రమే) | భౌతికముగా | ఎస్ఆర్ఓ నారపల్లి క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ, మియాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 6లో మొత్తం ఏరియా 882 చ॥గ॥లలో 12 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 49,50,51,52 & 53లలో సాన్వి ఎలైట్ నందు 750 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియాలతో సహా)తో నిర్మించబడిన 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 204లో గల ఇం.నెం. 8-2/2/2/204/ఎ/1 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నం. 205, పడమర: ఫ్లాట్ నెం. 203, ఉత్తరం: 4 అడుగుల వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం. **తాకట్టు ఋణభారాలు: లేవు** |
| 3 | శ్రీ దంతోజు శివ తండ్రి దంతోజు కృష్ణ మరియు శ్రీమతి దంతోజు శోబ భర్త శ్రీ దంతోజు కృష్ణ | 04.03.2025 | రూ. 28,56,913/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల పదమూడు మాత్రమే) | రూ. 36,20,000/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే) | రూ. 3,62,000/- (రూపాయలు మూడు లక్షల అరవై రెండు వేలు మాత్రమే) | భౌతికముగా | ఎస్ఆర్ఓ వనస్థలీపురం క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మం॥, తుర్కయాంజల్ గ్రా॥ & మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 269/ఎఎ2ఎలో 20 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా (439 చ॥గ॥ల లోనిది) కలిగిన ప్లాట్ నెం. 2 తూర్పు భాగములోని ఎస్వి ఎన్‌క్లేవ్‌లో గల బ్లాక్–ఎలో 845 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (టూ వీలర్ పార్కింగ్ ఏరియాతో కలుపుకొని)తో నిర్మించబడిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302లో గల ఇం.నెం. 3- 98/ఎ/ఎఫ్/302 యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేవం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 301. **తాకట్టు ఋణభారాలు: లేవు** |
| 4 | శ్రీ గోల్కొండ పవన్ కుమార్ తండ్రి శ్రీ గొల్కొండ భుపేందర్ మరియు శ్రీమతి నయిని ఉమాదేవి భర్త శ్రీ గోల్కొండ పవన్ కుమార్ | 02.12.2024 | రూ. 39,55,342/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల యాభై ఐదు వేల మూడు వందల నలభై రెండు మాత్రమే) | రూ. 29,10,000/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల పది వేలు మాత్రమే) | రూ. 2,91,000/- (రూపాయలు రెండు లక్షల తొంభై ఒక్క వేలు మాత్రమే) | భౌతికముగా | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాపూజీనగర్ వద్ద 162.00 చ॥గ॥లు లేదా 135.43 చ॥మీ॥లలో 20.25 చ॥గ॥లు లేదా 16.93 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు కామన్ ఏరియాలతో నిర్మించబడిన జి2, గ్రౌండ్ ఫ్లోర్‌లో గల మున్సిపల్ ఇం.నెం. 1-6-174/72/1/ఎ (పిటిఐఎన్ నెం. 1090135977) యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: ఇం.నెం. 1-6-174/72/1/ఎ లోని పోర్షన్, పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్ ఖాళీ స్థలం, దక్షిణం: 20'-0" అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇం.నెం. 1-6-174/12/1 & ఎఎంపి, 12/1/ఎ & 6'-0" వెడల్పు కామన్ ఖాళీ స్థలం, పడమర: పొరుగువారి ఇం.నెం. 1-6-174/బి/14. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: జి1, దక్షిణం: కారిడార్, తూర్పు: స్టెయిర్‌కేస్, పడమర: రోడ్డు. **తాకట్టు ఋణభారాలు: లేవు** |
| 5 | శ్రీ పటారు ప్రజాపతి తండ్రి శ్రీ పటారు రామచందర్ మరియు శ్రీమతి పటారు మణిమాల భర్త పటారు ప్రజాపతి | 06.11.2024 | రూ. 40,00,888/- (రూపాయలు నలభై లక్షల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | రూ. 29,10,000/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల పది వేలు మాత్రమే) | రూ. 2,91,000/- (రూపాయలు రెండు లక్షల తొంభై ఒక్క వేలు మాత్రమే) | భౌతికముగా | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, బాపూజీనగర్ వద్ద 162.00 చ॥గ॥లు లేదా 135.43 చ॥మీ॥లలోని 20.25 చ॥గ॥లు లేదా 16.93 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు కామన్ ఏరియాలతో కలుపుకొని ఎస్1 రెండవ అంతస్తులోని మున్సిపల్ ఇం.నెం. 1-6-174/72/1/ఎ (పిటిఐఎన్ నెం. 1090135977) యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్ ఖాళీ స్థలం, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇం.నెం. 1-6-174/12/1 & 12/1/ఎ & ఎఎంపి, 6'-0" వెడల్పు కామన్ ఖాళీ స్థలం & 1-6-174/12/1 & 12/1/ఎ, పడమర: పొరుగువారి ఇం.నెం. 1-6-174/బి/ 14 & ఎఎంపి, 4'-6" వెడల్పు కామన్ ఖాళీ స్థలం. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఎస్2, దక్షిణం: కారిడార్, తూర్పు: స్టెయిర్‌కేస్, పడమర: కారిడార్. **తాకట్టు ఋణభారాలు: లేవు** |

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనలు అధికారిక వెబ్‌సైట్ ఎన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ **(https://www.canfinhomes.com/ SearchAuction.aspx)** వద్ద లభించును. **www.bankeauctionwizard.com** లింకును రెఫర్ చేయండి.

**తేది: 12.06.2025,** **సం/– అధీకృత అధికారి,**
**ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్)** **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

# పోల్ టాక్స్ రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

నర్సంపేట జూన్ 11(సాక్ష్యం న్యూస్ ) :
పోల్ టాక్స్ రద్దు చేయాలని కోరుతూ బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం డివిజన్ అధ్యక్షులు జి రాజు, ఖానాపురం మండల అధ్యక్షుడు మెరుగు గంగాధర్ ఆధ్వర్యంలో కేబుల్ ఆపరేటర్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆపరేటర్ల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే, ట్రాన్స్కో సీ ఎం డి వరంగల్ డి.ఇ తో ఫోన్లో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఎనో ఏళ్లుగా



ప్రజల వినోదానికి అనుగుణంగా కేబుల్ టీవీ ప్రసారాలను కొనసాగిస్తున్న కేబుల్ ఆపరేటర్లకు పోల్ టాక్స్ వారికి భారంగా మారకుండా విద్యుత్ శాఖ అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు జి రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజల వినోదానికి అనుగుణంగా కేబుల్ టీవీ ప్రసారాలను కొనసాగిస్తున్న కేబుల్ ఆపరేటర్ల పై ప్రభుత్వం పోల్ టాక్స్ భారం మోపడం సరైన విధానం కాదని ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన కోరారు. ఖానాపురం మండల అధ్యక్షుడు మెరుగు గంగాధర్ మాట్లాడుతూ మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఇప్పటికే నష్టాలలో నడుపుతున్న కేబుల్ టీవీ లపైప్రభుత్వం టీఎస్ ఎన్పీడీసీఎల్ ద్వారా పోల్ టాక్స్ పేరుతో అదనంగా వాడుతున్న కరెంటు పోల్ లను లెక్కించి పోల్ టాక్స్ కట్టాలంటూ కేబుల్ టీవీ ఆపరేటర్ల పై అదనపు ఆర్థిక భారాన్ని మోపడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే పోల్ టాక్స్ విధానాన్ని నిలిపివేయాలని, కేబుల్ టీవీ ఆపరేటర్లను కుటీర పరిశ్రమలు గా గుర్తించి వివిధ శాఖల ద్వారా రుణ సదుపాయం కల్పించి కేబుల్ టీవీ ఆపరేటర్లను ప్రోత్సహించాలని గంగాధర్ అన్నారు . ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షుడు సిహెచ్ పాపిరెడ్డి చీకటి ఓదెలు కొలిపాక రాజాలు కూన తిరుపతి చెన్నారావుపేట మండల అధ్యక్షుడు వేముల వేణు గౌడ్ వీరబోయిన శ్రీనివాస్ గోపు వేణు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మెరుగు బాబు సుధాకర్ ప్రభాకర్ ప్రదీప్ సతీష్ దూపటి కుమారస్వామి పీర్ నాయక్ రామ్మూర్తి చిట్యాల దయాకర్ విద్యాసాగర్ స్నేహిత్ శ్రీనివాసరెడ్డి సుందరగిరి బిక్షపతి సదానందం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి : పి.బల్వంత్ రావు

- నిద్రవస్థలో తెలంగాణ విద్యా కమిషన్ : పి.బల్వంత్ రావు
- ప్రభుత్వ పాఠశాలల్లో కొరవడిన మౌలిక వసతులు
- కార్పొరేట్ విద్యలో ఫీజుల నియంత్రణలో సర్కారు విఫలం
- సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:
తెలంగాణలో రాష్ట్రంలో విద్యవ్యవస్థలో ప్రీప్రైమరీవిద్యనుండి ఉన్నతవిద్యవరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైనవిద్యబోధన, నైపుణ్యమైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం అందరికీ జీవితకాల అభ్యాసాన్ని ప్రోత్సహించి, విద్యలో నూతన సంస్కరణలు తీసుకోరావడానికితెలంగాణప్రభుత్వం కొత్తవిద్యా కమిషన్ఏర్పాటు చేయడం జరిగినది..ఈ నేపథ్యంలో గడిచిన ఏడాది కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యను వ్యాపార కేంద్రంగా మార్చుకొని



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేద విద్యార్థులకు అందని ద్రాక్ష పండు వలె ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యకు క్రమంగా దూరం చేస్తున్న వైనం పై బుధవారం నాడు జై భీమ్ సేన,ఫైట్ ఫర్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల వ్యవస్థాపకులు,అధ్యక్షులు పి.బల్వంత్ రావు రేవంత్ రెడ్డి సర్కార్ పై తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యా కమీషన్ జాడ ఎక్కడ..?లేదన్ని,అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య స్పష్టంగా ఏర్పడిందంటూ, ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లుగా మధ్యాహ్న భోజన ప్రక్రియ సక్రమంగా లేదన్ని,ఉచిత యూనిఫాంల కొలతల కొరత పై, విద్యార్థినులకు సరిపడా టాయిలెట్స్ లేకపోవడం పై,విద్యార్థులకు పాఠాలు నేర్పించాల్సిన హెడ్మాస్టర్. టీచర్లు బాల కార్మికులుగా,వెట్టి చేయిస్తూ,మేస్త్రి పనులు చేయిస్తున్నారు..ప్రభుత్వ గాంట్స్,ప్రవేట్ గ్రాంట్స్ దుర్వినియోగం అవుతున్నప్పటికీ,అసాంఘిక కార్యకలాపాలకు లైంగిక వేధింపులకు అడ్డాగా మారుతున్నాయని పత్రికల్లో కథనలు వచ్చిన విద్య కమీషన్ జాడ లేదంటూ..కార్పొరేట్ విద్యా సంస్థలలో బాలల హక్కుల చట్టం 2009 విద్యా హక్కు చట్టం %=ుజు% విద్యా సంస్థలో 25%రిజర్వేషన్ బడుగుబలహీన వర్గాలకు,వెనుకబడిన వర్గాల పిల్లలకు 25% రిజర్వేషన్ సీట్లు ఊసేలేదన్ని ఆయన రేవంత్ రెడ్డి సర్కారు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయాల పై తానే నేరుగా తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యావ్యవస్థలో ఆవగింజంతైన మార్పు కూడా రాకపోవడంతో ఎందుకు రేవంత్ రెడ్డి సర్కార్ విద్య కమిషన్ను ఏర్పాటు చేసిందో తక్షణమే సమాధానం చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. రానున్న విద్య సంవత్సరంలో ప్రభుత్వ విద్యాలయాలలో ఏర్పడిన వసతుల కొరత పై కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయాలంటూ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# నేడు మ్రోగనున్న బడి గంట

**మొదటిపేజీ తరువాయి..**
విద్యార్థి గదులను శుభ్రపరిచే పనిలో పాఠశాల యాజమాన్యాలు సిబ్బంది తలమునకలైనారు. ప్రతి ఏడు జూన్ 12వ తేదీన పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులు తల్లిదండ్రులు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడంలో తల మునకలైనారు. పట్టణంలో ఎక్కడ చూసినా పుస్తకాల దుకాణాలు, బ్యాగులు ఆమె దుకాణాల తో పాటు విద్యార్థులకు అవసరమయ్యే వస్తువులను టిఫిన్ బాక్సులను, ట్రంక్ బాక్సులను కొనుగోలు చేయడంలో సందడిగా పట్టణం తయారైంది. ఇదిలా ఉంటే ఈ విద్యా సంవత్సరంలో నూతన విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకు విద్యార్థుల తల్లిదండ్రులు తహతహలు పడుతూ పాఠశాలలు ఇవ్వబడి చక్కర్లు కొడుతున్నారు. ఏ పాఠశాలలో చేర్పితే తమ విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని ఏ పాఠశాలలో చదువు బాగా నేర్పుతారా అని వాకాపు చేస్తూ తల్లిదండ్రులు నిర్ణయానికి రాక తల మునకలవుతున్నారు. కొంతమంది తల్లిదండ్రులు గత వారం రోజుల ముందే తమ విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకొని మిగతా పనులలో నిమగ్నమవగా, కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ప్రారంభం అయ్యాక నిర్ణయం తీసుకుందామని కాస్త నిదానంగా నిర్ణయం తీసుకుందామని వాయిదా వేసుకున్నారు. ఇక పాఠశాలల ఆంక్షలతో విద్యార్థుల తల్లిదండ్రులకు చలి జ్వరం పుట్టుకొస్తుంది.
విద్యార్థిని చేర్పించిన నాటి నుండి తమ పాఠశాలలోనే విద్యార్థులకు కావలసిన పుస్తకాలు యూనిఫారంలో తమ వద్ద కొనాలని డిమాండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కొంటున్నారు. తలకు మించిన భారంతో పుస్తకాల రేట్లు ఆకాశంలో తేలి ఆడడంతో అప్పు సపోర్ట్ చేసి విద్యార్థులకు కావలసిన సామాగ్రిని సమకూర్చుకుంటున్నారు. ప్రతి ఏడు పెరిగే ఫీజుల మూతకు విద్యార్థుల తల్లిదండ్రులు కుదేలులై చేసేది ఏమీ లేక తలబాదుకుంటూ విద్యార్థులను పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఏ ఏడు కు ఆ ఏడు పాఠశాలల యాజమానులు చేసే జిముకులకు తల్లిదండ్రులు ఆకర్షితులు అవుతున్నారే తప్ప తమ విద్యార్థుల విద్యా బోధన పై మాత్రం ఆసక్తి చూపడం లేదు. గత విద్యా సంవత్సరానికి సంబంధించిన రిజల్టను పెద్దపెద్ద బోర్డు రూపంలో పాఠశాలల ముందుంచి విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. మరికొందరైతే ప్రధాన కూడళ్ల వద్ద తమ పాఠశాలలకు సంబంధించిన కార్యకలాపాల ను పెద్దపెద్ద హోర్డింగులు ఏర్పాటు చేసుకున్నారు. పుస్తకాల ధరలు ఆకాశంలో విహరిస్తుండగా మేము కూడా ఏమి తక్కువ కాదన్నట్టుగా పుస్తకాల మోసే బ్యాగులు కూడా ఆకాశంలో విహరిస్తున్నాయి. నూతనంగా ఒక విద్యార్థిని పాఠశాలలో చేర్చేందుకు సుమారుగా 30 నుండి 40 వేల రూపాయలు సరాసరిగా ఖర్చు అవుతున్నట్లు తల్లిదండ్రులు వెల్లడించారు.

# జిల్లాలో పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి!

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:
శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లాఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ , ఏ డి ఏ సంధ్యారాణి, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో వీరారెడ్డి , మండల వ్యవసాయ అధికారులు, ఆయిల్ ఫామ్ సిబ్బంది, రైతులతో కలిసి ఉద్యానవన ఆయిల్ ఫామ్ సాగు కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని ఐ ఐ ఓ పి ఆర్ ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది అని అన్నారు. ఈ సంవత్సరం 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1545 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు ఎం/ఎస్ . లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగినది. తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై 11,001/- రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ.4,200/- చొప్పున మొత్తంగా రూ.16,800/- రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును. ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో బానోత్ బోని, భానోత్ రవి 7:30 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు ఉద్యానవన, వ్యవసాయ శాఖ తరపున వారిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా రైతులు అత్యధిక శాతంలో వరి పండిస్తారని, పంట మార్పిడి చేయకుండా వరి పండించడం వల్ల దిగుబడిలో వ్యత్యాసాలు వచ్చి రైతులకు ఆశించిన ఆదాయం ఉండదన్నారు పంట మార్పిడి చేపట్టినట్లయితే భూమి సారవంతమై ఆదాయాలు మెండుగా ఉంటాయన్నారు. రైతులందరూ ఆయిల్ ఫామ్ పై మొగ్గు చూపాలన్నారు . ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ మొక్కలతో పాటు, డ్రిప్ సిస్టం, ఆయిల్ ఫామ్ నిర్వహణకు సబ్సిడీ అందిస్తుందన్నారు. రత్నాపూర్ గ్రామంలో రైతులు 7:30 ఎకరాల ఆయిల్ ఫామ్ గాను 428 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇందుకుగాను 02 లక్షల 90 వేల రూపాయల సబ్సిడీ మూడు సంవత్సరాల్లో మంజూరు అవుతుందన్నారు. ఆయిల్ ఫాం సాగు కు ఒక ఎకరాకు లక్షన్నర నికర



ఆదాయం చేకూరుతుందన్నారు. ఇదేవిధంగా ఏడెకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే 10 లక్షల ఆదాయం ఆశాజనకంగా చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటకు పాడు చేసే విధంగా ఏ ఇతర జంతువుల బెడద ఉండదని తెలిపారు. ఇప్పుడు వేసిన ఆయిల్ ఫామ్ పంటను మూడు సంవత్సరాలు జాగ్రత్తగా కాపాడుకుంటే నాలుగో సంవత్సరం నుంచి మంచి గిట్టుబాటు ధర ఆదాయం చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటను జిల్లాలో అధిక మొత్తంలో సాగు చేయాలని, మండల వ్యవసాయ అధికారులు రైతులు దగ్గరకు వెళ్లి ఆయిల్ పంట యొక్క పూర్తి వివరాలను రైతులకు అవగాహన చేయడం జరుగుతుందని తద్వారా రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి అన్నారు.రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేస్తూ ముందుకు పోవాలన్నారు మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కలెక్టర్ సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ ఎండీ వీరా రెడ్డి గారు, మేనేజర్ కృష్ణ రావు మైక్రో ఇరిగేషన్ అధికారులు ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై జెబిఎస్ ఆర్.టి.సి. డ్రైవర్లకు అవగాహన

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 11...
హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్, రాహుల్ హెగ్డే డి.సి.పి. ట్రాఫిక్-1 ఆదేశాల మేరకు బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం జె .బి.ఎస్. ఆహారం, వ్యాయామంపై దృష్టి పెట్టాలని తెలియజేసినారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదు అన్నారు. నాగుల అశోక్ ఇన్స్పెక్టర్ టిటిఐ బేగంపేట మాట్లాడుతూ ఆర్.టి.సి. బస్సులో ప్రయాణం అంటేనే సురక్షిత ప్రయాణం అన్నారు. ఒక బస్సు లో సుమారు 50 నుండి 60 మంది







ఆర్.టి.సి. డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. కార్యక్రమానికి సి. వేణుగోపాల్ రెడ్డి, అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్-1 నార్త్ డిస్ట్రిక్ట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తన బస్సులలో ప్రతిరోజూ సుమారు రూ. 54 లక్షల మంది ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తుంది కాబట్టి నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎప్పుడు కూడా పనికిరాదు అన్నారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ప్రతి ఒక్కరు వారి కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. అందరు తప్పని సరిగా జీవిత భీమా చేసుకోవాలి. ముఖ్యంగా ఆందోళనకు గురికావద్దు. జీవన శైలిలో ప్రయాణికుల ప్రాణాలు ఒక డ్రైవర్ చేతిలోనే ఉంటాయి, కాబట్టి డ్రైవర్ ఎల్లప్పుడూ జాగ్రత్తగా బస్సును నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం అతి ప్రమాదకరం అని చెప్పారు. ప్రమాదాలు ఉచితం కానీ అవయవాలు ఉచితం కాదు అన్నారు. వాహనాలు ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా నడపరాదు. రోడ్డు భద్రత నియమాలను అందరూ తప్పకుండా పాటించాలి అని తెలియజేసినారు.గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ వాహనాలు నిదానంగా నడపాలి అన్నారు. అతి వేగం అంతిమ ప్రయాణం అవుతుంది. ముఖ్యంగా సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ మొదలైన ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దాని వల్ల వారి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా హాని కలిగించడం వలన వారి యొక్క కుటుంబాలలో విషాదఛాయలు నెలకొంటున్నాయని చెప్పారు.
ఈ కార్యక్రమములో సుమారు 150 మంది డ్రైవర్స్ ఎన్ .సుచరిత- రీజినల్ మేనేజర్ సికింద్రాబాద్, అపర్ణ కళ్యాణి, జి.ఎన్. పవిత్ర డిప్యూటీ ఆర్.ఎం.ఓ, డిపో మేనేజర్ సుధాకర్, బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్, కృష్ణ పాల్గొన్నారు.

# పేదల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్

## బిఆర్ఎస్ అంటేనే బంధీపోటు రాష్ట్ర సమితి
## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 11 జూన్:
కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు విమర్శించారు.జై బీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా మెదక్ లోని గోల్కొండ వీధిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాల ముందు నిరసన తెలిపారు. సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఎన్డియే సర్కార్ ఘోరంగా విఫలం అయిందన్నారు.భారత రాజ్యాంగాన్నే మార్చే కుట్ర కేంద్రంలోని మోడీ సర్కార్ చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది కేసీఆర్ అని, దానిని సరిచేసుకుంటూ పేదలకు సంక్షేమ పథకాలు అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.కాంగ్రెస్ వి 420 హామీలని కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని,కెసిఆర్ ఫ్యామిలీయే 420ఫ్యామిలీ ని ఘాటుగా విమర్శించారు. లిక్కర్ కేసులో జైలుకెళ్ళింది ఎమ్మెల్సీ, కెసిఆర్ కూతురు కవిత కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అంటేనే బందీ పోట్ల రాష్ట్ర సమితి అని సునీత రావు ఏద్దేవా చేశారు. పదేండ్ల లో బిఆర్ఎస్ పెద్దలు దోచుకున్నదంతా కక్కిస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని కొనియాడారు.సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని, ఇందుకు నిదర్శనం కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం, పిసిసి పదవులే నిదర్శనమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలు వేస్తామన్నారు.
రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారులంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.గడప గడప కు ప్రభుత్వ పథకాలు చేరేలా మహిళా కాంగ్రెస్ కార్యకర్త కృషిచేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులను కలిసి సన్నబియ్యం అమలు తీరును తెలుసుకొని అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరికాల అనుసూర్య,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని,జిల్లా నాయకులు ముక్తా బాయి, అరుణ, కమల, మెదక్ జిల్లా మహిళా జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పడిగే స్వరూప, స్వప్న, అయితార%శీ% మల్లేశ్వరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉదయం ఖాళీ కడుపుతో ఈ 10 ఫుడ్స్ అస్సలే తీసుకోవద్దు



ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో కొన్ని పదార్థాలు తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి ఇబ్బందులు వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల వాటిని తినకుండా ఉండడమే ఉత్తమమని చెబుతున్నారు. ఆ పదార్థాలేంటో ఇప్పుడు చూద్దాం!

ఆయిల్‌లో డీప్ ఫ్రై చేసిన పదార్థాలను ఉదయాన్నే తీసుకోవద్దని సూచిస్తున్నారు. దీని వల్ల నీళ్లు ఎక్కువగా తాగాల్సి పరిస్థితి వస్తుందట. ఇంకా అజీర్తి, పొట్ట ఉబ్బరం, ఇబ్బంది పెడతాయట.నిల్వ పచ్చళ్లు కూడా పరగడపున తినకపోవడమే మంచిదని చెబుతున్నారు. పచ్చళ్లలో ఉప్పు, నూనె, కారం ఎక్కువగా ఉంటాయి. ఇవి అజీర్తి, గ్యాస్ కలిగిస్తాయి కాబట్టి టిఫిన్ లో నిల్వ పచ్చళ్లు తినకపోవడమే మంచిదంటున్నారు.కారం, ఉప్పు, మసాలాలు ఎక్కువగా ఉన్న ఫుడ్ ఖాళీ పొట్టతో తింటే ఇబ్బందిగా ఉంటుందని చెబుతున్నారు. గుండెల్లో మంట ఇబ్బంది పెడుతుందట.ఈ జాబితాలో నిమ్మజాతి పండ్లు కూడా ఉన్నాయి. సిట్రస్ ఫ్రూట్స్ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వాటిని పరగడుపున తింటే గ్యాస్ సమస్య వస్తుందట. అందువల్ల నిమ్మ, నారింజ వంటివి ఖాళీ పొట్టతో తీసుకోవద్దని సూచిస్తున్నారు.ఉదయం లేవగానే మెజారిటీ జనాలకు కడుపులో కాఫీ, టీ పడాల్సిందే. అయితే ఏదైనా తిన్న తర్వాతనే అవి తాగాలని సూచిస్తున్నారు. ఏమీ తినకుండా తీసుకుంటే ఎసిడిటీ ఇబ్బంది పెడుతుందట.కార్బొనేటెడ్ డ్రింక్స్ (శీతల పానీయాలు) కూడా ఉదయాన్నే తీసుకోకూడదని చెబుతున్నారు. వీటిలోని కార్బొనేటెడ్ పొట్ట ఉబ్బరం కలిగిస్తుందని చెబుతున్నారు.ఇక స్వీట్స్ అనేవి అస్సలే తీసుకోవద్దని చెబుతున్నారు. పరగడుపున స్వీట్స్ తీసుకుంటే ఇన్సులిన్ స్థాయులు వేగంగా పెరుగుతాయట. అంతేకాకుండా జీర్ణాశయంలోని ఎంజైమ్స్ బద్ధకంగా మారతాయట.ఉదయం పూట కొవ్వు పదార్థాలు కూడా తీసుకోకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. హార్డ్ ఛీజ్, ఫ్యాట్ ఎక్కువగా ఉండే పాల పదార్థాలు ఉదయాన్నే తీసుకోవడం వల్ల అజీర్తి కలుగుతుందట.ఖాళీ కడుపుతో ఐస్ క్రీమ్స్ కూడా తినకపోవడమే మంచిదట. ఇవి జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగిస్తాయని చెబుతున్నారు. ఇందులో కొవ్వుతోపాటు చక్కెర శాతం కూడా ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఇవి తింటే వికారంతోపాటు అజీర్తి సమస్యలు వస్తాయని చెబుతున్నారు.ఇక దానిమ్మ గింజలు కూడా పొద్దున్నే తీసుకోవద్దని అంటున్నారు. ఈ పండు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, పరగడుపున తీసుకోకూడదని చెబుతున్నారు. ఇందులో ఉండే యాసిడ్ జీర్ణవ్యవస్థకు చిరాకుపరుస్తుందని గుండెల్లో మంటకూడ కారణం అవుతుందని అంటున్నారు.

# మీలో ఈ లక్షణాలు ఉన్నాయా?



వీటిని నిర్లక్ష్యం చేస్తే కిడ్నీ వ్యాధుల ముప్పు ఎక్కువ!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే కిడ్నీల పనితీరు సరిగ్గా జరగాలని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరంలోని మలినాలను తొలగించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయని అంటున్నారు. ఇవి సమర్థంగా పనిచేయడం వల్ల అనేక దీర్ఘకాలిక సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుందని వెల్లడిస్తున్నారు. కానీ, ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, మూత్ర పిండాల వ్యాధులు వచ్చే ముందు కనిపించే లక్షణాలను గమనించి చికిత్స తీసుకుంటే తీవ్రం కాకముందే తప్పించుకోవచ్చని చెబుతున్నారు. మార్చి 13న ప్రపంచ కిడ్నీ డే నేపథ్యంలోనే ఆ లక్షణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మూత్రంలో మార్పులు: కిడ్నీ వ్యాధులు వచ్చే ముందు మూత్రంలో మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. తరచూ మూత్రానికి వెళ్లడం, ముఖ్యంగా రాత్రి సమయంలో సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జన, మూత్రంలో నురగ, రక్తం పడడం, ఇంకా మూత్రం పోసే సమయంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయని వెల్లడిస్తున్నారు. శరీరంలోని మలినాలను మూత్రం ద్వారా కిడ్నీలు బయటకు పంపిస్తాయని.. అందుకే కిడ్నీలో తలెత్తే మార్పులను నిర్లక్ష్యం చేయవద్దని సూచిస్తున్నారు.

### మూత్రంలో రక్తం

వాపు : మూత్ర పిండాలు పనితీరు సరిగ్గా జరగని సమయంలో శరీరంలోని ద్రవాలు వివిధ భాగాల్లో పేరుకుపోతాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా వాపు సమస్య వస్తుందని చెబుతున్నారు. కాళ్లు, మడమలు, చేతులు, ముఖం, కళ్ల చుట్టూ వాపు కనిపిస్తుందని సూచిస్తున్నారు. ఈ సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.

అలసట : మీకు అలసటగా ఉందా? విశ్రాంతి తీసుకున్నా సరే తగ్గట్లేదా? అయితే, మూత్రపిండాల్లో సమస్యకు కారణమయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీల పనితీరు మందగించి రక్తంలోనే మలినాలు నిలిచి బలహీనంగా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా శరీరానికి ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల అనిమీయా ప్రమాదం ఉందని తెలిపారు. అందుకే తరచూగా నీరసం, అలసటగా అనిపిస్తే జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు.

### అలసట

చర్మ సమస్యలు : దురద, చర్మ సమస్యలు కూడా కిడ్నీ వ్యాధులకు ముందస్తు హెచ్చరికలని నిపుణులు అంటున్నారు. కిడ్నీల పనితీరు తగ్గినప్పుడు శరీరంలోని మలినాలు బయటకు కాకుండా రక్తంలో పేరుకుపోయి చర్మ సమస్యలు వస్తాయని తెలిపారు. దురద, పొడి చర్మం, ర్యాషెస్ లేకుండా భరించలేని దురద, చర్మంలో మార్పులు వస్తాయని వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా ఎలాంటి క్రీములు వాడినా ఫలితం లేకపోతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

### దురద

వికారం, వాంతులు : ఇవి కూడా మూత్ర పిండాల సమస్యకు లక్షణాలేనని నిపుణులు అంటున్నారు. శరీరంలోని మలినాలు రక్తంలో పేరుకుపోయి.. జీర్ణవ్యవస్థపైనా ప్రభావం చూపుతాయని తెలిపారు. ఫలితంగా కొంచెం తిన్నా కడుపు నిండిన భావన, నోటి నుంచి దుర్వాసన, ముఖ్యంగా ఉదయాన్నే వికారం, వాంతులు చేసుకుంటారని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే బరువు తగ్గడం, పోషకాహార లోపానికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.

### వికారం, వాంతులు

తిమ్మిర్లు : తరచూగా కండరాల్లో తిమ్మిర్లు ముఖ్యంగా కాళ్లలో రావడం కిడ్నీ వ్యాధులకు హెచ్చరిక అని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో క్యాల్షియం, ఫాస్పరస్, పొటాషియం లాంటి ముఖ్యమైన ఖనిజాలు తగ్గడం, ఎలక్ట్రోలైట్లు పనితీరు వల్ల ఈ సమస్య వస్తుందని వెల్లడిస్తున్నారు. డీ హైడ్రేషన్ కావడం వల్ల కూడా తిమ్మిర్లు వస్తాయని అంటున్నారు.

తిమ్మిర్లు

### వైద్యులను ఎప్పుడు సంప్రదించాలి?

అయితే, ఈ లక్షణాలుంటే కచ్చితంగా కిడ్నీ వ్యాధులు వచ్చినట్లు భావించవద్దని నిపుణులు చెబుతున్నారు. అలాగనీ నిర్లక్ష్యం చేయకూడదని అంటున్నారు. వీటిలో అనేక లక్షణాలు మీకు కనిపిస్తుంటే వైద్యులను సంప్రదించి సలహాలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ లక్షణాలను గమనించి జాగ్రత్తపడడం వల్ల వ్యాధి తీవ్రం కాకముందే జాగ్రత్తపడవచ్చని సలహా ఇస్తున్నారు.



## గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా?

అన్నం, పాస్తా, బ్రెడ్ తరచూగా తింటున్నారా? ఈ అలవాట్లతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందట!

ఈ మధ్య కాలంలో చిన్న వయసులోనే చాలా మంది గుండె వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారమణని నిపుణులు అంటున్నారు. అందుకే గుండె ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామంతో పాటు ఒత్తిడిని తగ్గించుకోవాలని చెబుతున్నారు. ఇంకా వీటితో పాటు రోజూవారీ ఆహారంలో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే, మనకు తెలియకుండా చేసే కొన్ని తప్పులు, అలవాట్లు వల్ల గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

సోడా ఎక్కువగా తాగడం: సోడా ఎక్కువగా ఉండే శీతల పానీయాలు తాగడం వల్ల గుండెకు హానీ చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందులో అధికంగా ఉండే చక్కెర గుండెపై తీవ్ర చెడు ప్రభావం చూపుతుందని వెల్లడిస్తున్నారు. ఇంకా తరచూగా తాగడం వల్ల బరువు, రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయని వివరిస్తున్నారు. ఫలితంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువని తెలిపారు.

### గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

ప్రాసెస్డ్ మాంసం తినడం : ప్రిజర్వేటివ్‌లు వాడి నిల్వ ఉంచిన మాంసం తినడం వల్ల గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. ఇంకా సోడియం, కొవ్వులు ఉపయోగించి ఫ్రిజ్‌లో పెట్టిన మాంసం వల్ల కూడా ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. ఇలా నిల్వ చేసిన మాంసం వల్ల శాచురేటెడ్ ఫ్యాట్స్, నైట్రేట్స్ శాతం పెరుగుతుందని.. ఫలితంగా గుండె ముప్పు ఎక్కువ అవుతుందని వివరిస్తున్నారు.

పాస్తా, బ్రెడ్, అన్నం ఎక్కువగా తినడం : మనలో చాలా మంది రోజూవారీ ఆహారంలో అన్నం, పాస్తా, బ్రెడ్ తీసుకుంటుంటారు. అయితే, ఇందులో అధికంగా ఉండే కార్బోహైడ్రేట్స్ రక్తంలో చక్కెర స్థాయులను, బరువును పెంచేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. వీటికి బదులుగా ఫైబర్ అధికంగా ఉండే తృణధాన్యాలు తీసుకోవడం వల్ల ఇవి అదుపులో ఉంటాయని సూచిస్తున్నారు.

గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

చిప్స్ ఎక్కువగా తినడం : మనలో చాలా మందికి ముఖ్యంగా చిన్నారులు, యువత చిప్స్ ఇష్టంగా తింటారు. కానీ ఇందులో ఎక్కువగా ఉండే సోడియం, ట్రాన్స్ ఫ్యాట్ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఉప్పును ఎక్కువగా వాడడం వల్ల రక్తపోటు పెరిగి గుండెపై ఒత్తిడి పడుతుందని వివరిస్తున్నారు.

గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు


ఐస్‌క్రీములు తరచూగా తినడం : చక్కెర, శాచూరేటెడ్ ఫ్యాట్స్‌తో నిండి ఉన్న ఐస్ క్రీములు తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. తరచూగా ఐస్ క్రీములు తినడం వల్ల బరువు పెరగడానికి అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇంకా రక్తంలో చక్కెర, కొవ్వు స్థాయులు పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు.

గుండె ఆరోగ్యం

నిలబడి ఆహారం తినడం : నిల్చొని ఆహారం తినడం హానీ చేసే అలవాటు కాకపోయినా.. జీర్ణక్రియపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణక్రియ మందగించడంతో పాటు ఎక్కువగా ఆహారం తీసుకుంటామని తెలిపారు. ఫలితంగా శరీరానికి అవసరమైన దాని కన్నా ఎక్కువగా తీసుకుని.. బరువు పెరుగుతారని వివరిస్తున్నారు.

త్వరగా, ఎక్కువగా తినడం : ఈ మధ్య కాలంలో చాలా మంది సమయం లేక త్వరగా తినేస్తున్నారు. ఇలా త్వరగా, ఎక్కువగా తినడం వల్ల గుండెకు హానీ చేస్తుందని నిపుణులు అంటున్నారు. వేగంగా తినడం వల్ల తెలియకుండానే ఎక్కువ ఆహారం తీసుకుంటారని.. ఫలితంగా ఊబకాయం బారిన పడతారని తెలిపారు. దీంతో గుండె వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

# బీపీ, షుగర్ ఉన్నవాళ్లు మందు తాగొచ్చా?



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా మెజార్టీ జనాలు డయాబెటిస్ బాధితులే. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయితే నిత్యం మందులు వాడాల్సిందే. అంతేకాకుండా తినే ఆహారం విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలోనే మధుమేహులు మద్యం తాగొచ్చా? తాగితే ఏం జరుగుతుంది? అనే సందేహాలు వస్తుంటాయి. మరి దీనికి నిపుణుల సమాధానం ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.ఈ రోజుల్లో చాలా మందికి మద్యం తాగే అలవాటు ఉంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే మందు తాగడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువని, ఇక మధుమేహం ఉన్నవారు ఆల్కహాల్ తాగితే మరికొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే ఛాన్స్ ఉంటుందంటున్నారు. అసలు డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు మద్యం తాగకపోవడమే మంచిదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్ మనోహర్ అంటున్నారు. డయాబెటిస్‌కు మద్యం తోడైతే అగ్నికి ఆజ్యం పోసినట్లే అని వివరిస్తున్నారు. ఎందుకంటే మధుమేహులకు సహజంగానే నాడులు దెబ్బతినే ముప్పు ఎక్కువని, దీనికి తోడు డ్రింక్ చేయడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని అంటున్నారు. ఎంత ఎక్కువకాలం నుంచి డయాబెటిస్‌తో బాధపడుతుంటే అంత ఎక్కువగా నాడులు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.దీని కారణంగానే చాలా మంది కాళ్లు చేతుల తిమ్మిర్లు, మంట పెట్టటం, సూదులతో పొడిచినట్టు అనిపించటం వంటి సమస్యలతో ఇబ్బందులుపడతారని అంటున్నారు. ఇక దీనికి మద్యం కూడా తోడైతే సమస్య మరింత తీవ్రమవుతుందని, ఇంకాస్త త్వరగా నాడులు దెబ్బతినే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఈ కారణంగా కాళ్లు మొద్దుబారి, పుండ్లు పడొచ్చని, ఒకవేళ పుండ్లు మానకపోతే వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి రావొచ్చని అంటున్నారు. ఇవేకాకుండా ఇంకొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

సాధారణంగానే షుగర్ ఉన్నవారిలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండవు. అదే వారు ఆల్కహాల్ సేవించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలలో చాలా మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా మద్యం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది హైపోగ్లైసీమియాకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా తక్కువగా ఉండే పరిస్థితిని హైపోగ్లైసీమియా అంటారు. చెమటలు పట్టడం, వణుకు, ఆకలి, బలహీనత, మూర్ఛ వంటివి దీని లక్షణాలు. ఇక దీనిని నియంత్రించకుండా వదిలేస్తే ఆకస్మిక మరణానికి దారితీయవచ్చంటున్నారు నిపుణులు.కాబట్టి డయాబెటిక్ రోగులు వీలైనంత వరకు మద్యానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఎప్పుడైనా మద్యం తాగాల్సి వస్తే విధిగా భోజనం చేసి, ఆ తర్వాత మాత్రలు వేసుకోవాలని సూచిస్తున్నారు. మద్యం తాగాక భోజనం చేయకపోతే మందులు వేసుకోవద్దని అంటున్నారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మనోహర్ చెబుతున్నారు.

# నడుము నొప్పి ఉంటే కిడ్నీలో రాళ్లు ఉన్నట్లేనా?

ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, ప్రారంభ దశలోనే దీనిని గుర్తించడం ద్వారా సులభంగా సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, చాలా మందికి అసలు కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలియక సమయాన్ని వృథా చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అసలు కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి? దీని లక్షణాలు ఏంటి? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.

కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి: మూత్ర పిండాల్లో రాళ్లు కాల్షియం అక్సినేట్, కాల్షియం ఫాస్ఫేట్ రెండు రకాలుగా ఉంటాయి. మూత్రంలో ఘన పదార్థాలైన సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్, కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలు ఉంటాయి. ఈ ఘన పదార్థాలు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయని నిపుణులు తెలిపారు. ఇలా మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయని వివరిస్తున్నారు.

మూత్ర పిండాలు

కిడ్నీలో రాళ్లు ఉంటే కనిపించే లక్షణాలు ఇవే: నడుమునొప్పి, కడుపునొప్పి: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడే వారిలో ఎక్కువగా నడుమునొప్పి, కడుపునొప్పి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రనాళంలో రాయి అటుఇటు కదిలిన్నప్పుడు నొప్పి వస్తుందని తెలిపారు. ఇంకా రాయి మూత్రనాళంలో అడ్డుపడి కిడ్నీపై ఒత్తిడి పెంచుతుందని.. ఫలితంగా కిడ్నీ నొప్పి అకస్మాత్తుగా వస్తుందని వివరిస్తున్నారు. కిడ్నీలో పెద్ద రాళ్లు ఉంటే నొప్పి ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

కడుపు నొప్పి : మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట: కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి లేదా మంటగా ఉంటుందని తెలిపారు. రాయి మూత్రాశయం, బ్లాడర్ మధ్యలో ఉన్నప్పుడు ఈ నొప్పి వస్తుందని అంటున్నారు. ఒకవేళ కిడ్నీలో రాళ్ల సమస్యను గుర్తించకపోతే అని యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్కు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట

తరచుగా బాత్రూమ్కు వెళ్లడం: కిడ్నీలో రాళ్లు ఉన్న వారు తరచూగా మూత్ర విసర్జన చేస్తారని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వ్యక్తులతో పోలిస్తే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారని.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ లక్షణం కనిపిస్తుందని వివరిస్తున్నారు.

మూత్రంలో రక్తం: ఇంకా కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారిలో మూత్రంలో రక్తం కనిపిస్తుందని నిపుణులు అంటున్నారు. రక్తం ఎరుపు, గులాబీ లేదా గోధుమ రంగులో ఉంటుందని.. ఒక్కోసారి రక్తంలో కణాలు, మైక్రోస్కోప్ లేకుండా చూడలేనంత చిన్నవిగా ఉంటాయని తెలిపారు. దీన్ని 'మైక్రోస్కోపిక్ హెమటూరియా' అంటారని చెబుతున్నారు.

మూత్రంలో రక్తం మూత్రం దుర్వాసన: సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తుల్లో మూత్రం వాసన రాదని.. కానీ, కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్రం నురుగుతో పాటు దుర్వాసన వస్తుందని అంటున్నారు. ఇంకా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడూ కూడా మూత్రం ఇలానే వస్తుందని చెబుతున్నారు. బ్యాక్టీరియా కారణంగా యూరిన్ దుర్వాసన వస్తుందని వివరిస్తున్నారు.

కొద్దిగా మూత్ర విసర్జన చేయడం: ముఖ్యంగా మూత్రం పోసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. మూత్రపిండాల్లో కొన్నిసార్లు పెద్ద రాళ్లు మూత్ర నాళంలో చిక్కుకుపోతాయని.. దీని వల్ల మూత్ర విసర్జన సాఫీగా జరగదని చెబుతున్నారు. ఇంకా మూత్ర ప్రవాహాన్ని రాళ్లు అడ్డుకుంటాయని.. ఫలితంగా వాష్రూమ్కు వెళ్లిన ప్రతి సారీ కొద్ది మొత్తంలో మూత్రం వస్తుందని వివరిస్తున్నారు.

మూత్ర పిండాలు



వికారం, వాంతులు: మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి వికారం, వాంతుల లక్షణాలు సాధారణంగా కనిపిస్తుంటాయని నిపుణులు అంటున్నారు. దీని వల్ల నొప్పి కూడా ఎక్కువగా బాధ పెడుతుంటుందని వివరిస్తున్నారు.

చలి జ్వరం: ఇంకా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో చలి జ్వరం లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. ఎందుకంటే కిడ్నీలో ఉండే రాళ్లు మూత్ర నాళాన్ని అడ్డుగా ఏర్పడి మూత్రం బయటకి విసర్జితం కాకుండా చేస్తుందని తెలిపారు. ఇలా రాళ్లు అడ్డుపడటం వల్ల మూత్రం తిరిగి కిడ్నీలోకి చేరి ఇన్ఫెక్షన్కి దారి తీసి.. ఇన్ఫెక్షన్ వల్ల చలి జ్వరం వస్తుందని వివరిస్తున్నారు.

## రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**నేల సారం కోసం పంటల మార్పిడి అలవర్చుకోవాలి**
**వ్యవసాయంతో పాటు పశుపోషకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి**
**జూపూడి ఏరువాకలో కలెక్టర్ లక్ష్మీశ సూచనలు**

విజయవాడ,జూన్11(సాక్ష్యం): వ్యవసాయ ప్రధానమైన ఎన్ టి ఆర్ జిల్లాలో ఏరువాక పౌర్ణమి పండుగను బుధవారం జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు-, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చిన-ల్గ÷టెతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు- రైతుకు కొంత లాభసాటిగా ఉంటు-ందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటు-న్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80??? రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. యమ్. ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీ రామినేని రాజా, మండల పార్టీ ప్రెసిడెంట్ ,కాకి దేవమాత, జూపూడి గ్రామ సర్పంచ్ మరియు తదితర ప్రజాపతినిధులు పాల్గొన్నారు. పి. యమ్. సుబానీ, డిస్ట్రిక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, డి. శైలజ, మండల వ్యవసాయ అధికారి , ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

### పొదిలి ఘటనపై మంత్రి లోకేశ్ హెచ్చరిక

అమరావతి,జూన్11(సాక్ష్యం): మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యచేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, డ్యూటీలో ఉన్న పోలీసులపై వైసీపీ సైకోలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారంటూ మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. జగన్ తన తల్లిని, చెల్లిని మెడపట్టి బయటకు గెంటేశారని, అలాగే వారిని కోర్టుకు ఈడ్చారని ఫైర్ అయ్యారు. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశలేనని లోకేష్ విమర్శించారు. మహిళలపై వైసీపీ నేతలు మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై చేసిన దాడికి జగన్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు.

## సూపర్ సిక్స్ హామీల్లో మరో పథకం

### నేటినుంచి తల్లికి వందనం అమలుకు శ్రీకారం
### 67 లక్షల మందికి తల్లికి వందనం కింద నగదు జమ
### సిఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి,జూన్11(సాక్ష్యం): తల్లులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి



వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా గురువారం తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. జూన్ 12న తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం అర్ధరాత్రి నుంచే నిధులు విడుదల కానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా తల్లులకు కానుకగా తల్లికి వందనం ఇవ్వనుంది ప్రభుత్వం.. ఈ మేరకు సీఎం చంద్రబాబు.. తల్లికి వందనంపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు వారి ఖాతాల్లో జమ చేయనుంది. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు.. విధి విధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం.. కాగా, సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు తల్లికి వందనం అమలుపై నిర్ణయం తీసుకుంది..

# ఆకట్టుకున్న వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా

**కృష్ణా తీరంలో ఉత్సాహంగా సాగిన ప్రదర్శనలు**

**వాటర్ క్రాఫ్టులపై వేయిమంది యోగాసనాలు**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కేశినేని చిన్ని**

విజయవాడ,జూన్11(సాక్ష్యం): తొలి జాము నుంచి చిరు జల్లులు సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. బుధవారం ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు-సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు- వంటి 201 వాటర్ క్రాఫ్టులపై వెయ్యిమంది, నదీ తీర ప్రాంతంలో ఏర్పాటు-చేసిన పచ్చని తివాచీలపై మరో వెయ్యి మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్ణంగా



పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు- ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీ-ఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు- పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు ప్రపంచానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు- షరీఫ్ హానిఫ్ తెలిపారు. విజయవాడ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులని.. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు- తెలిపారు. ఇదేవిధంగా గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. యోగా ప్రతిఒక్కరి జీవితాల్లో భాగం కావాలని ఎంపీ శివనాథ్ పిలుపునిచ్చారు. ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు- చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర-2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటు-న్నారన్నారు. యోగాచరణను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా జీవితాంతం యోగాను అనుసరించడం వల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు. యోగాంధ్రలో భాగంగా ఎన్‌టీ-ఆర్ జిల్లా వివిధ వర్గాల ప్రజలకు యోగాపై అవగాహన కల్పించి, చైతన్యవంతులు చేయడంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా ముందుంటోందని, ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటోందని జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా అన్నారు. వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా థీమ్‌ను ఎంపిక చేసుకొని కృష్ణా తీరంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమం ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వపడుతున్నట్లు-, ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగాన్ని, పాల్గొన్న ఔత్సాహికులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మే 21 నుంచి నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణలో ముందున్న ఎన్‌టీఆర్ జిల్లా ఇప్పుడు సాధించిన ప్రపంచ రికార్డు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిత్యం వివిధ వర్గాల ప్రజలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యోగాసనాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని.. టీ-మ్ ఎన్‌టీ-ఆర్ స్ఫూర్తితో ప్రపంచ రికార్డు సాధించడం సంతోషాన్నిచ్చిందని, ఈ ప్రపంచ రికార్డు జిల్లా అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు, ప్రజలు ప్రతిఒక్కరికీ దక్కినట్లు- తాను భావిస్తున్నాన్నారు. ఇదే స్ఫూర్తితో యోగాచరణలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు. రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నా ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావడం ఆనందం కలిగిస్తోందన్నారు. కృష్ణమ్మ ఒడిలో దుర్గమ్మ పాదాల చెంత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన యోగాసనాలకు పట్టం కట్టడం జీవితంలో మరచిపోలేని సంఘటనగా భావిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అమరావతి బోటింగ్ క్లబ్, ఏపీటీడీసీ, అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్, ఈషా ఫౌండేషన్, టూరిజం తదితర విభాగాలు ఏర్పాట్లను సమన్వయపరిచాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా. ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

**గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన**

**మా హయాంలో రైతులకు స్వర్ణయుగం**

**రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం**

**పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్**

**కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం**

ఒంగోలు,జూన్11(సాక్ష్యం): రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి




సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ-పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏడాదిగా వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం

**ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం**
**కూటమిలో జనసేనది కీలక భూమిక: నాదెండ్ల**

అమరావతి,జూన్11(సాక్ష్యం): కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌ది చాలా కీలక పాత్ర.. పాలసీ మేకింగ్, వాగ్దానాల అమలు విషయంలో పవన్ కల్యాణ్ అన్నిటినీ సమన్వయం చేస్తూ ముందుకెళ్తున్నారు. కూటమిలో జనసేనకు ఎక్కువ బాధ్యత ఉంది.. ప్రజలకోసం కూటమికి జనసేన ఎప్పుడూ సహకరిస్తుందని జనసేన పీఏసీ చైర్మన్, ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. కూటమి ఏడాది పాలన పై మాట్లాడిన ఆయన.. అమరావతి, పోలవరం వంటి కీలక అంశాలపై దృష్టి సారించి అభివృద్ధిని కొనసాగిస్తున్నాం అన్నారు. సూపర్ 6 కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు మేం సవాల్ చేస్తున్నాం.. డిబేట్‌కు రెడీ.. ప్రభుత్వం పాలనలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పారదర్శకంగా టెక్నాలజీని ఉపయోగించి సంక్షేమాన్ని ప్రజలకు చేర్చుతున్నాం. వైసీపీ పాలన విచిత్రంగా, అనుభవం లేక, స్వలాభం కోసం వ్యవస్థను దుర్వినియోగం చేశారు. సంక్షేమం పేరుతో ప్రలోభాలు పలికారు.. పరిపాలనపై ఏనాడూ దృష్టి పెట్టలేదు.. వ్యవస్థకు అపార నష్టం కలిగింది.. కేంద్రం నుంచి 100 శాతం సహకారం అందుతోంది. గతంలో కన్నా ఇప్పుడు ఎక్కువ అండగా కేంద్రం నిలబడుతుంది.. ప్రజలకు పథకాలు సరిగ్గా అందించామని గుర్తించి కేంద్రం సహకరిస్తోందన్నారు. కొన్ని ఛాలెంజెస్ పాలనలో ఉన్నాయి.. గతంలో వ్యవస్థలను దుర్వినియోగం చేసి అరాచక పాలన చేశారు.. గాడితప్పిన వ్యవస్థను సెట్ చేస్తూ.. ప్రజల కోసం అంకితభావంతో పనిచేయడానికి కొంత సమయం పడుతుందన్నారు.. ఆర్థికంగా రాష్ట్రం చాలా దెబ్బతింది. ఎప్పుడూ లేనివిధంగా అప్పులు, ఏ పని చేయాలన్నా కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది.. ఇవి అన్ని అధిగమించి సంక్షేమం చేస్తున్నాం.. ఇప్పుడు జాగ్రత్తగా, పద్ధతిగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. ఒకవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిని కలిపి ముందుకు వెళ్తున్నాం. టీమ్ వర్క్‌తో సవాళ్ల మధ్య కూడా స్మూత్ గవర్నెన్స్ కొనసాగుతోందని తెలిపారు. పోలవరం, అమరావతి పైన కేంద్ర మద్దతు స్పష్టంగా ఉంది.. రాష్ట్రానికి ఎటు-వంటి ఇబ్బంది లేకుండా కేంద్రం సహాయం చేస్తోందన్నారు నాదెండ్ల మనోహర్.. కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్‌ది చాలా కీలక పాత్ర. పాలసీ మేకింగ్, వాగ్దానాల అమలు విషయంలో పవన్ కల్యాణ్ అన్నిటినీ సమన్వయం చేస్తూ ముందుకెళ్తున్నారు. కూటమి పాలనలో సమన్వయానికి కొంత సమయం పడుతుంది. ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనపై పూర్తిగా దృష్టి సారించాం. కూటమిలో జనసేనకు ఎక్కువ బాధ్యత ఉంది. ప్రజలకోసం కూటమికి జనసేన ఎప్పుడూ సహకరిస్తుంది. మొదటి ఏడాది పాలనపై స్పష్టమైన దృష్టితో ముందుకెళ్లాం. రాబోయే రోజుల్లో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తాం. కమిటీ-లను ఏర్పాటు-చేసి యువతకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తాం. కొత్త తరానికి రాజకీయాల్లోకి జనసేన తీసుకొస్తోంది. యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి, పాలిటిక్స్‌లో పెనుమార్పులు తేవడమే లక్ష్యం అన్నారు.. ప్రజలకు మేలు చేసే విషయంలో బలమైన విశ్వాసంతో ముందుకు సాగుతాం. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి అద్భుత నాయకత్వం కూటమికి ఉందన్నారు.



## తిమ్మాపూర్‌లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడీ టీచర్



నారాయఖేడ్ జూన్ 11(సాక్ష్యం న్యూస్ ) మనూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ సత్య మాట్లాడుతూ 0-5 సోషల్ పిల్లల్ని అంగన్వాడి స్కూల్లో చేర్పాలన్నారు ప్రభుత్వం ఉచిత పథకాలు అనేక నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ బడులను బలోపేతం కూడా చేస్తుందన్నారు పిల్లల తల్లిదండ్రులను మోటివేట్ చేసే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ సవిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌కే భవన్‌కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు




బోయిన్పల్లి జూన్ 11 (సాక్ష్యం న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు న్యాయ విచారణ కమిషన్ (జస్టిస్ పిసి ఘోష్ కమిషన్) ముందు హాజరయ్యేందుకు వెళుతున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మద్దతుగా బి ఆర్ కే భవన్ కు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, ఏకే మురుగేష్, అనిల్ కిషోర్ గౌడ్, అమీరుద్దీన్, జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, లడ్డు, నరేందర్ రెడ్డి, హేమంత్ పటేల్, శివ గౌడ్, చిందం శ్రీనివాస్, అరుణ్ రావు, పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు బి ఆర్ కే భవన్ కు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## సంగారెడ్డిలో మన్నే కుల సంఘం జాయింట్ కలెక్టర్ కలిసి వినతిపత్రం



సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా మన్నే కుల%శీ% విషయంలో జిల్లా లో ఉన్న 11 మండల తహశీల్దార్ కి మన్నే కుల సర్టిఫికెట్ జారీచేయడం లో ఆలస్యం చేయకూడదని వినతి పత్రం అందజేయడం జరిగింది . అలాగే వర్గీకరణ జరగక ముందు మన్నే వారు కొంత మంది మన్నే కుల సర్టిఫికెట్తీసుకోలేకపోయారు కావున వారికి తగిన సమయంలో మన్నే (44) కుల సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా జారీ చేమని సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ను కోరడం జరిగింది సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మన్నే నారాయణరాష్ట్ర ఉపాధ్యక్షులు డి. బుదయ్య ప్రధాన కార్యదర్శి మన్నే వెంకట్సంయుక్త కార్యదర్శి మన్నే శ్రీనివాస్ఉపాధ్యక్షులు ఇ.మల్లేశం మన్నే శివకుమార్సహాయ కార్యదర్శి సిహెచ్ రంగయ్యమన్నే భీమ్ రావు పాల్గొన్నారు.

## ఐఐటిలో ఆల్ ఇండియా ఉత్తమ ర్యాంక్ సాధించిన మన్నే విశ్వత



సాక్షం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా మన్నే కుల సంఘం ఐ ఐ టీ జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాలలో సంగారెడ్డి కి చెందిన మన్నే లక్ష్మి వెంకట్ దంపతుల ద్వితీయ కుమార్తె మన్నే విశ్విత అల్ ఇండియా 1841 ఉత్తమ ర్యాంకు సాధించిన సందర్భంగా మన్నే కుల సంఘం సంగారెడ్డి జిల్లా వారు కలిసి అభినందించారు. ఈ లాగే మన మన్నే కులానికి మంచి పేరు తేవాలని కోరారు ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు మన్నే నారాయణరాష్ట్ర ఉపాధ్యక్షులు డి బుదయ్య ప్రధాన కార్యదర్శి మన్నే వెంకట్ సంయుక్త కార్యదర్శి మన్నే శ్రీనివాస్ఉపాధ్యక్షులు ఇ మల్లేశం, మన్నే శివకుమార్ ఉప కార్యదర్శి రంగయ్య, మన్నే భీమ్ రావు పాల్గొనడం జరిగింది.

## ఖేడ్‌లో జాతీయ లోక్ అదాలత్




నారాయణఖేడ్ జూన్ 11( సాక్ష్యం న్యూస్ ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో జాతీయ లోక్ అదాలత్ లొ భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మరియు సంగారెడ్డి జిల్లాలోని న్యాయస్థానాల్లో నిర్వహించబడుతోంది అని నారాయణఖేడ్ ఎస్సై విద్య చరణ్ రెడ్డీ తెలియజేశారు, ఇందులో భాగంగా నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కొన్ని కేసులు ముఖ్యంగా ట్రాఫిక్ చలాన్లు,చిన్నపాటి ఫిర్యాదులు, పౌర వివాదాలు పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడతాయని తెలియజేశారు, లోక్ అదాలత్ ద్వారా కేసులు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, సులభంగా పరిష్కారమవుతాయని. కేసు పరిష్కారం అయిన వెంటనే న్యాయబద్ధమైన తీర్పులు ఇవ్వబడతాయని. ప్రజల సమయాన్ని, ఖర్చును ఆదా చేసే ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని నారాయణఖేడ్ ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి తెలియజేశారు.

## గురు పీఠంలో దత్తాత్రేయ స్వామి సాయిబాబ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- జిన్నారం పెద్ద గోని అంజమ్మ లింగయ్య గౌడ్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం
- గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని రమాదేవి శివకుమార్ గౌడ్





సాక్ష్యం న్యూస్, శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం దేవాలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు శ్రీ సాయిబాబ దేవాలయాలలో ఉదయం నుండే ప్రత్యేక పూజలు ప్రారంభమైనాయి. అందులో భాగంగా 6:30 నిమిషాలకు కాకడ హారతి, 7:30 నిమిషాలకు శ్రీ దత్తాత్రేయ స్వామి మహా పూజలు అభిషేకం అర్చన, ఉదయం 10 గంటలకు మహామంత్ర వాహనం, ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు హోమము కార్యక్రమం కూడా వేద పండితుల మధ్య నిర్వహించారు. శ్రీ గురు పీఠం ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతుల సహకారంతో గురు పీఠంలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గిరిజన గురుకుల బాయ్స్ పాఠశాల భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

- తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర వ్యవస్థాప అధ్యక్షులు ధీరావతు రవినాయక్, ప్రధాన కార్యదర్శి కొర్రా శంకర్ నాయక్లు డిమాండ్



మిర్యాలగూడ డివిజన్ జూన్ 11 (సాక్ష్యం న్యూస్) గిరిజన గురుకుల పాఠశాల (బాయ్స్ ) దామరచర్ల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈరోజు గిరిజన గురుకుల పాఠశాల భవనం నిర్మాణ పనులను తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర బృందం పరిశీలించింది.. ఈ సందర్భంగా టి ఆర్ జి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ మాట్లాడుతూ దామరచర్ల మండలంలో ఉన్నటువంటి ట్రైబల్ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాయ్స్ ) దామరచర్లకు సంబంధించిన శాశ్వత భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఇప్పటికి కేవలం 10% పనులు కూడా పూర్తి కాలేదు. ఈ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు దామరచర్లలో నార్కెట్పల్లి టు అద్దంకీ హైవే ప్రక్కన కనీసం ప్రహరీ గోడ లేనటువంటి అద్దె భవనములో వసతులు లేక అనేక ఇబ్బందులు పడి చదువుతున్నారు. ఈ పాఠశాల విద్యార్థులకు కనీసం తరగతి గదులు సరిపడ లేకపోగా, డార్మెటరీస్ కూడా సరిపడ అందుబాటులో లేదు. స్నానపుగదులు, మరుగుదొడ్లు కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా లేని పరిస్థితి ఉంది. రక్షిత మంచినీరు లేదు. మొత్తంగా చెప్పాలంటే విద్యార్థులకు గురుకుల పాఠశాలలో అకడమిక్ వాతావరణం లేదు. ఇటువంటి సమస్యల వలన గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ప్రభుత్వ సంకల్పం గాడి తప్పే ప్రమాదం ఉంది. కావున సంబంధిత అధికారులు, భవన నిర్మాణ గుత్తేదారులతో చర్చించి, వెంటనే భవన నిర్మాణం పనులు పూర్తి చేయించి విద్యార్థులకు మంచి వాతావరణంలో విద్యనభ్యసించేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీను నాయక్ నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ తనిఖీ చేసిన తహశీల్దార్ వాజిద్ అలీ





కోదాడ జూన్ 11 (సాక్ష్యం) సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలో తొగర్రాయి గ్రామంలో రేషన్ షాప్ ను తహశీల్దార్ వాజిద్ అలీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు బుధవారం ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మూడు నెలలు రేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ ఐ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ జూన్ 11 (సాక్ష్యం) పట్టణ పరిధిలో బాలాజీనగర్, ఉత్తమ్ పద్మావతి నగర్ ప్రాంతాల్లో బుధవారం (నేడు) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ బానోతు నరసింహ నాయక్ మంగళవారం తెలిపారు. ఆయా ఫీడర్ల పరిధిలో మరమ్మత్తులు, చెట్ల తొలగింపు చేపడుతున్నందున విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి

## గడ్డం వివేక్ వెంకటస్వామికి శుభాకాంక్షలు: నగేష్ చారి



సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 11... కార్మిక శాఖ మాత్యులుగా నియమితులైన సందర్భంగా వారికి పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐఎన్టియుసి ఈ ఎస్ ఐ హాస్పిటల్ నాచారం బ్రాంచ్ అధ్యక్షులు పోలోజు నగేష్ చారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కార్మిక శాఖ మంత్రుల ఆధ్వర్యంలో కార్మిక భీమా సంస్థ ఈఎస్ఐ అవినీతికి అక్రమాలకు కుంభకోణాలకు పాలుపడ్డారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం లో కార్మిక శాఖ మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈఎస్ఐ సంబంధించిన కార్మికులకు మెరుగైన సేవలు అందేలా చూస్తారని మీరు డాక్టర్ మీ అనుభవం పేషెంట్లకు మంచి సేవలు అందుతాయని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పి. నగేష్ చారి పేర్కొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు దోహదం

అమరనాయిని వెంకటేశ్వరరావు



కోదాడ జూన్ 11 (సాక్ష్యం) భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అమరనాయిని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కోదాడ మండలంలోని తొగర్రాయి గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. తహశీల్దార్ వాజిద్ అలీ పాల్గొని మాట్లాడారు. ఆర్ఐలు రాజేష్, జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, కార్యదర్శి అభిలాష్, కరుణాకర్, సులోచనరావు, నర్సింహారావు, వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్‌కు హాజరైన కెసిఆర్

### బిఆర్‌కె భవన్ వద్ద కేసీఆర్‌కు మద్దతుగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు



శేరిలింగంపల్లి సాక్ష్యం ప్రతినిధి : కాళేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కి సంఘీభావంగా ట్యాంక్ బండ్ వద్ద గల బి ఆర్ కే భవన్ కు చేరుకున్నారు కాళేశ్వరం కమిషన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, మిద్దెల మల్లారెడ్డి అద్వర్యంలో కెసిఆర్ కి మద్దతుగా వేలాది మంది శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లారు. శేర్లింగంపల్లి నాయకులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉ ద్యమం చేసి సాధించిన తెలంగాణ మరి తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ను నెంబర్ వన్ గా నిలబెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అలాంటి వారిని ఏదో లక్ష కోట్లు అవినీతి జరిగిందని లేనిపోని సొల్లు మాటలు చెప్పి, బట్ట కాల్చి మీద వేసి దోషి గా నిలబెట్టి విచారణకు పిలవడం చాలా దారుణం ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజలు మద్దతు ఉన్న గొప్ప నాయకుడు ఆయనని ఎవ్వరూ ఏమి చెయ్యలేరు అని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించడం చేతకాక. కేసీఆర్ బలపడు తున్నారు బి ఆర్ ఎస్ పార్టీ బలపడి మళ్ళీ అధికారం లో కీ వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయ నీతి నీ అనుసరిస్తున్నారు అని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారు అని కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రం కీ శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్. బాబాయ్. శంకర్ నాయక్. సతీష్. రాజు ముదిరాజ్. అవినాష్ రెడ్డి. శ్రీనివాస్.. జాకీర్ తదితరులు పాల్గొన్నారు

## రుచిత ఒడినింపుట కార్యక్రమానికి హజరైన నాయకులు



ఖానాపురం జూన్ 11( సాక్ష్యం న్యూస్) : ఖానాపురం మండల కేంద్రంలోని గుండ్లపెల్లి మమత -కిరణ్ దంపతుల పుత్రిక గుండ్లపెల్లి రుచితకు నూతన ఫలపుష్పాలంకారణ (ఒడినింపుట) కార్యక్రమానికి బీఆర్ ఎస్ నాయకులు ,కాంగ్రెస్ నాయకులు హజరై రుచితను ఆశీర్వదించారు. మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరిహరిబాబు ,మాజీ సర్పంచ్ శాఖమూరి చిరంజీవి ,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,వల్లెపు శ్రీను ,గంగాపురం రాజు , రేవన్ ,గుండ్లపెల్లి సదానందం-భవాని ,గుండ్లపెల్లి విజయ్ -జ్యోతి, బుడిగె మల్లేష్ -మంజుల, నెల్లికుదురు గౌడ సంఘం అధ్యక్షులు మందారపు సుధాకర్ గౌడ్ -హైమవతితదితరులు పాల్గోన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అదనపు కలెక్టర్



దేవరకద్ర జూన్ 11( సాక్ష్యం న్యూస్) : మండల పరిధిలోని మినుగో ని పల్లి గ్రామంలో బుధవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు. రైతులు ఈ రెవెన్యూ సదస్సులనువినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య రెవెన్యూ సిబ్బంది వారు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్, హరీష్‌రావులను కలిసిన కాటం శివ





**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 11 ...**తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి కాటం శివ తన జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రులు, శాసనసభ్యులు హరీష్ రావు, కేటీఆర్ గార్లను వారి నివాసంలో మర్యాపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కాటం శివ విద్యార్థుల సమస్యల పైన అనునిత్యం పోరాటం చేస్తు విద్యార్థుల తరుపున నిలబడడాన్ని అభినందించారు. ఇదే విధంగా మీరు విద్యార్థుల సమస్యల పైన పోరాటం చేసి వారి తరఫున నిలబడాలని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## నాచారం పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కలను తొలగించాలని జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్‌కు వినతి



**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 11..** నాచారం పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించాలని జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ ఎంటమాలజీ పంకజ ను కలిసి వినతి పత్రాన్ని బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ అందజేశారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చెరువులోకి మురుగునీరు రాకుండా సుమారు కోటి ఎనభై లక్షల రూపాయల వ్యయంతో మురుగునీటి డైవర్షన్ లైను ఏర్పాటు చేయడం అయినదని ఆ పనులు దాదాపుగా పూర్తయ్యాయన్నారు. ఈ పనులు పూర్తయితే చెరువులోని నీళ్లు పూర్తిగా ఖాళీ చేయించి గుర్రపు డెక్క మరియు పూడిక తొలగించాలని కోరడమైనది. చెరువులో నెలకొన్న గుర్రపు డెక్కకు సంబంధించిన సంబంధించిన ఫోటోలు వీడియోలు కమిషనర్ కు చూపించడం జరిగిందన్నారు. తొందరలోనే గుర్రపు డెక్క తొలగించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## బాపు వెంటే మేము.. గులాబీ దళపతి కెసిఆర్‌కు మద్దతుగా తార్నాక డివిజన్‌ని నుంచి భారీగా తరలిన గులాబీ సైన్యం



**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 11...** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ బీసీ గోష్ కమిషన్ విచారణకు బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ హాజరవును అన్న నేపథ్యంలో గులాబీ దళపతికి మద్దతుగా సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ హైదరాబాద్ యూత్ వింగ్ అధ్యక్షులు ఆలకుంట హరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాజరై కేసీఆర్ కూబ్ మద్దతు తెలిపారు. ఆ కమిషన్ కాళేశ్వరం కమిషన్ కాదు అది కాంగ్రెస్ కమిషన్ అది రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా కక్ష పెట్టుకొని కెసిఆర్ ను ఇబ్బంది పెట్టాలని వేసిన కమిషన్ అని ఆరోపించారు., ఇలాంటి కమిషన్లు 100 వేసిన కూడా కెసిఆర్ ని ఏం చేయలేరని రాబోయే ప్రభుత్వము బీఆర్ఎస్ ప్రభుత్వము అని అలకుంట హరి అన్నారు. గడిచిన 18నెలలోనే రేవంత్ రెడ్డి పాలనను చూసి తెలంగాణ ప్రజలు చిదరించుకుంటున్నారు, ఇప్పుడు ఇప్పుడు ఎలక్షన్స్ పెట్టినా కూడా మళ్లీ కెసిఆర్ గారిని గద్దెనెక్కించే విధంగా తెలంగాణ ప్రజల ఆలోచిస్తున్నారు అని అలకుంట హరి చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, కురెల్లి నాగరాజు గౌడ్, రాజేష్ వైష్ణవ్, ప్రవీణ్, వీణ, మారయ్య, విజేయందర్, కుమారస్వామి, కుమార్, అరుణ్, మలేష్, వీరేష్, జెనర్ధన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై ఉండాలి: ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్ సాక్ష్యం జూన్ 11...** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం లబ్దిదారులకు తుకారం గేట్ లోని ఎమ్మెల్యే నివాసంలో చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూప్రభుత్వ పథకాలు అర్హులైన పేదవాళ్లందరికి అందుతాయని, ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలు, మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. ప్రజల ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వం పై , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉండాలని, అప్పుడే ప్రజలకు సేవ చేయడానికి మరింత శక్తి వస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్దిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

– ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి







**నాగర్ కర్నూల్: సాక్ష్యం జూన్ 11 ..** ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరు అయిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని, నిరుపేదలు ఎవరున్నా సరే వారు ఏ పార్టీలో కొనసాగుతున్నా వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు అధైర్య పడకూడదన్నారు. నాగర్కర్నూల్ మున్సిపాలిటీని అభివృద్ధి రంగంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణా రావు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ కోర్టు కాదు రాజీ ద్వారా న్యాయం

- కొట్టుకుంటే ఒకరు గెలుస్తారు రాజీ అయితే ఇద్దరూ గెలుస్తారు - లోక్ అదాలత్ చిన్న చిన్న కేసులకు శాశ్వత పరిష్కారం
- ఈనెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ - కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డీ జానకి





**మహబూబ్ నగర్ బ్యూరో సాక్ష్యం జూన్ 11 ..**ఈ నెల 14న జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.రాజీమార్గం రాజమార్గం అంటూ కక్షలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం డబ్బులు వృథా చేసుకోవద్దని చిన్న చిన్న కేసుల విషయంలో కోర్టుల నడుమ కక్షలు పెంచుకోకుండా రాజీ మార్గాన్ని అవలంబించాలన్నారు.ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడ్డ దగిన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు సివిల్ తగాదా కేసులు ఆస్తి విభజన కుటుంబపరమైన నిర్వహణ రోడ్డు ప్రమాదాలు చిన్న చిన్న దొంగతనాలు వైవాహిక వివాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ టౌన్ న్యూసెన్స్ బ్యాంకు రికవరీ టెలిఫోన్ బిల్లులు విద్యుత్ చౌర్యం చెక్ బౌన్స్ కేసులు మొదలైనవన్నీ పరిష్కరించవచ్చునని ఆమె తెలిపారు.కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు అనే నానుడిని ఉదహరిస్తూ ఎలాంటి కక్షలతోనూ శాశ్వత పరిష్కారం సాధ్యం కాదని రాజీ ద్వారా సత్వర న్యాయం సాధ్యమవుతుందని ఆమె అన్నారు.పోలీసు సిబ్బంది కానిస్టేబుళ్లు కోర్టు డ్యూటీలో భాగంగా ఉండి రాజీ పడదగిన కేసుల్ని గుర్తించి ఇరుపక్షాలను కౌన్సిలింగ్ ద్వారా రాజీ చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి బాధితుడు వినియోగించుకుని శాంతియుత పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని ఆమె తెలిపారు.

## ఉపాధ్యాయుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరం



**వనపర్తి ప్రతినిధి, సాక్ష్యం జూన్ 11 ..** ఉపాధ్యాయులు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకోవాలనీ సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా రామచంద్ర రావు సూచించారు. బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనల మేరకు జిల్లా విద్యా, వైద్యశాఖల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉపాధ్యాయులకు సి.బి.పి, ఆర్.బిస్.ఎస్, ఎల్.ఎఫ్.టి, లిపిడ్ ప్రొఫైల్, యూరిక్ యాసిడ్, క్యాల్షియం, అమాలెస్ వంటి 8 రకాల వైద్య పరీక్షలు టి.హబ్ ద్వారా ఉచితంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకోవాలని సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించారు. దీనితో పాటు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల నుండి ఏ విధంగా రక్షించుకోవాలి అనే విషయాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ ఆరోగ్య శిబిరంలో జిల్లా విద్యా శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, మెడికల్ ఆఫీసర్లు, జిల్లా ఎన్సిడి బృందం, పీర్లగుట్ట, గాంధీనగర్ వైద్య సిబ్బంది, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే





**దేవరకద్ర సాక్ష్యం జూన్ 11 ..** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కౌకుంట్ల మండల కేంద్రంలో వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకై భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని ఆయన అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు, గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో కౌకుంట్ల మండల కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన తెలిపారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు, ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి లబ్ధిదారులకు కుట్టు మిషన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తదుపరి గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది అని ఆయన అన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి స్వప్న కిషన్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ కథలయ్య మాజీ ఎంపిటిసి ఆంజనేయులు తహసిల్దార్ సుందరరాజు ఉప తాసిల్దార్ ఆంజనేయులు పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్ నగర్ సాక్ష్యం జూన్ 11 ..**జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరిశ్రమల ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశించారు. బుదవారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో సంబంధిత శాఖలతో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ, మున్సిపల్, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ భాగస్వామ్యంతో పరిశ్రమల స్థాపనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు, పరిశ్రమల స్థాపనకు పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరేట్ శాఖ 3 పెండింగ్ దరఖాస్తులు వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్ వాహనాలు ఇద్దరికీ, షెడ్యూల్డ్ తెగల వారికి ఒకటి ట్రాక్టర్, ట్రైలర్ 1, కార్, మారుతి డిజైర్ 1 వాహనాలకు, పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు.గ్రీన్ ఇండస్ట్రియల్ సెజ్,పోలేపల్లి సెజ్ లో స్ట్రీట్ లైట్ లు పాత వాటి స్థానం లో కొత్తవి, రోడ్డు పాచ్ వర్క్ రిపేర్ జులై లోగా పూర్తి చేయాలని టి.జి.ఐ.ఐ.సి అధికారులను ఆదేశించారు. కాంపౌండ్ వాల్ పడి పోయిన చోట నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఓపెన్ డ్రైన్ పైప్ లైన్ వర్క్ టెండర్ పిలిచినట్లు టి.జి.ఐ.ఐ.సి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్, ఎల్.డి.యం.భాస్కర్, టి.జి. ఐ. ఐ సి జోనల్ మేనేజర్ కె.నాగ రాజు, డిప్యూటీ డైరెక్టర్ గణేష్, డి.పి. ఓ పార్థ సారథి, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రఘు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# ఓపెనింగ్ కోసం రేసులో ముగ్గురు ప్లేయర్లు!

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20న ఆరంభం కానుంది. ఆగస్టు 4 వరకు కొనసాగుతుంది. ఈ పర్యటన కోసం భారత జట్టు ఇంగ్లాండ్‌కు చేరుకుంది. గతంలో, ఇండియా ఎ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, టీమ్ ఇండియా కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ బ్యాట్ బలహీనంగా ఉన్నట్లు కనిపించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ స్థానం కూడా ప్రమాదంలో ఉందని చెప్పడం తప్పు కాదు.గత మ్యాచ్‌లో అభిమన్యు బ్యాట్ నిశ్శబ్దంగా ఉంది, కానీ రెండవ మ్యాచ్‌లో, జట్టు కెప్టెన్ అర్ధ సెంచరీ చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అభిమన్యు ఈశ్వరన్‌ను ఇండియా ఎ జట్టు కెప్టెన్‌గా నియమించారు. రెండవ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో, అభిమన్యు 13 బంతుల్లో 11 పరుగులకే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, కెప్టెన్ బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. రెండో ఇన్నింగ్స్‌లో అభిమన్యు ఈశ్వరన్ 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బలమైన స్థితిలో ఉంది. అతను కొన్ని పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ అతని అద్భుతమైన ప్రదర్శన టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో పెద్ద తేడాను కలిగిస్తుంది.నంబర్ వన్ స్థానంలో బ్యాటింగ్ చేసిన అభిమన్యు, కెఎల్ రాహుల్‌తో కలిసి రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించాడు. అభిమన్యుకు గతంలో భారత టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ అతనికి చివరి 11 మందిలో అవకాశం రాలేదు. అయితే, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, ఈసారి అభిమన్యు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అభిమన్యు 102 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 7750 పరుగులు చేశాడు. ఈ కాలంలో, అతను 27 సెంచరీలు సాధించగా, 30 హాఫ్ సెంచరీలు కూడా అతని బ్యాట్ నుండి వచ్చాయి. భారత ఎ జట్టు ప్రాక్టీస్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ అద్భుతంగా రాణించాడు. డబుల్ సెంచరీ సాధించాడు. అంతకుముందు, కరుణ్ ఐపిఎల్, దేశీయ క్రికెట్‌లో కూడా చారిత్రాత్మక పని చేశాడు. కాబట్టి, కరుణ్ నాయర్ ఓపెనర్‌గా ఎంపిక కావచ్చు. మరోవైపు, కెఎల్ రాహుల్ కూడా సెంచరీ చేసి రోజును కాపాడుకున్నాడు. కాబట్టి ఇప్పుడు ఈశ్వరన్‌కు అవకాశం లభిస్తుందో లేదో చూడాలి. యశస్వి జైస్వాల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు. అయితే మరో ఓపెనింగ్ స్లాట్ కోసం ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొని ఉంది. రేసులో కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్ లు ఉన్నారు.

టీమిండియా : శుబ్‌మాన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్/వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), అభిమన్యు ఈశ్వరన్, మహ్మద్ జయస్వర్, మహ్మద్ జయస్వర్, బి.ఎస్. ప్రసిద్ కృష్ణ, కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

# శ్రేయస్ ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై గంగూలీ తీవ్ర విమర్శలు

శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి



సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు.జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. "ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్-విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎటువంటి ఒత్తిడి లేదు. ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా."అని అన్నారు. ఈ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సౌరవ్ గంగూలీ విమర్శలు గుప్పించారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. "శ్రేయస్ అయ్యర్ ఒక సంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడు కాదు. అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్ లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నాను." అని గంగూలీ పేర్కొన్నారు.శ్రేయస్ అయ్యర్ టెస్ట్ కెరీర్‌ను పరిశీలిస్తే.. 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్ జట్టుతో ఆడాడు.

# ప్రాక్టీస్ సెషన్‌లో స్టేడియం పైకప్పునే బద్దలు కొట్టేశాడు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025)లో సూపర్ ఫ్లాప్ అయిన తర్వాత, భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఇప్పుడు ఫామ్‌లోకి తిరిగి వస్తున్నట్లు కనిపిస్తోంది. జూన్ 20న ప్రారంభమయ్యే టెస్ట్ సిరీస్‌కు ముందు భారత సీనియర్ జట్టు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. ఈ సమయంలో, పంత్ సిక్స్ కొట్టడంతో స్టేడియం పైకప్పు దెబ్బతింది. ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్ఫో ఖాతా నుండి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో, వాషింగ్టన్ సుందర్ బంతిని నెట్స్‌లో రిషబ్ పంత్ భారీ షాట్ ఆడగా.. అది కాస్తా స్టేడియం పైకప్పును తాకింది. దాంతో స్టేడియం పైకప్పు విరిగిపోయినట్లు చూడవచ్చు.

ఐపీఎల్ 2025లో లక్నో సూపర్‌జెయింట్స్ రికార్డు స్థాయిలో రూ. 27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత, పంత్ సీజన్ అంతా ఫామ్‌లో లేడు, చివరికి ఎటువంటి ప్రాముఖ్యత లేని మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. అతని జట్టు ఆ మ్యాచ్‌లో కూడా ఓడిపోయింది. అయినప్పటికీ, %దీజజ×% అతనికి భారత టెస్ట్ జట్టు వైస్ కెప్టెన్‌గా పదోన్నతి కల్పించింది. భారత క్రికెట్ జట్టు ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఒక వీడియో పోస్ట్ చేయబడింది. దీనిలో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజాతో సహా చాలా మంది ఆటగాళ్ళు యాక్షన్‌లో కనిపిస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సహా కోచింగ్ సిబ్బంది కూడా ఆటగాళ్లతో మాట్లాడుతూ నెట్స్‌లో చెమటలు పడుతూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నారు. గిల్, పంత్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయగా, సిరాజ్ మరియు బుమ్రా బౌలింగ్ చేస్తున్నారు. ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ నాయకత్వంలో జట్టు ఫీల్డింగ్ కూడా ప్రాక్టీస్ చేసింది. ఒక వీడియో ప్రకారం, ఈ ప్రాక్టీస్ సెషన్‌లో ప్రధాన భాగం బుమ్రా మరియు కెప్టెన్ గిల్ మధ్య జరిగిన ముఖాముఖి పోరాటం. గిల్ బుమ్రా బంతులను వదిలేయడం లేదా ఇబ్బంది పడటం కనిపించింది.




# ఆర్సీబీ గెలుపు వీడియోను ఎందుకు తొలగించారు?

## విజయ్ మాల్యా కొడుకు ఆగ్రహం

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల తర్వాత తమ తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. రజత్ పాటిదార్ కెప్టెన్సీలో ఆర్సీబీ జట్టు ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి టైటిల్ సాధించింది. తొలి సీజన్ నుంచి ఆర్సీబీ తరఫున ఆడుతున్న విరాట్ కోహ్లీకి కూడా ఇది తొలి ఐపీఎల్ ట్రోఫీ. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి. ఆర్సీబీ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా కుమారుడు సిద్ధార్థ్ మాల్యా కూడా ఈ వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అయితే ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ తొలగించింది. ఆర్సీబీ విజయం తర్వాత సిద్ధార్థ్ మాల్యా మ్యాచ్ చివరి క్షణాలకు సంబంధించిన కొన్ని వీడియోలను షేర్ చేశారు. ఆ వీడియోలో ఆయన టీవీ చూస్తున్నాడు. చివరి బంతి తర్వాత ఆర్సీబీ జట్టు గెలిచిన వెంటనే విజయ్ మాల్యా ఆనందంతో ఏడవడం ప్రారంభించారు. ఆయన కన్నీళ్లు ఆగడం లేదు. అయితే ఇన్‌స్టాగ్రామ్ ఆ వీడియోను తొలగించడమే కాకుండా.. సిద్ధార్థ్ మాల్యా ఖాతాపై కొన్ని రోజుల పాటు తన ఎ.ా లో వ ం్ల తో మాట్లాడకుండా నిషేధం విధించింది.సిద్ధార్థ్ మాల్యా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాపై నిషేధం తొలగిపోగానే.. ఆయన ఒక వీడియో షేర్ చేస్తూ తన ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. "ఆర్‌సీబీ విజయం తర్వాత నేను ఒక భావోద్వేగ వీడియోను షేర్ చేశాను. చాలా మంది దానిని ఇష్టపడ్డారు. కానీ ఆ వీడియోను ఇ న్ స్టా ( గ్రా మ్ ం తొలగించింది. నన్ను ఎ.ా లో వ ం్ల తో



మాట్లాడకుండా నిషేధించింది. అందులో కాపీరైట్ విధానాన్ని ఉల్లంఘించారని ఆరోపించింది. అయితే అందులో కేవలం బ్యాక్‌గ్రౌండ్‌లో మ్యాచ్ దృశ్యాలు మాత్రమే ఉన్నాయి. ఇది పూర్తిగా అసంబద్ధం." అని సిద్ధార్థ్ మాల్యా అన్నారు.బీసీసీఐ, ఐపీఎల్ ఈ చారిత్రక క్షణాన్ని తన నుంచి లాగేసుకున్నాయని సిద్ధార్థ్ మాల్యా ఆరోపించారు. సిద్ధార్థ్ తొలి సీజన్‌లలో ఆర్‌సీబీకి మద్దతుగా ప్రతి మ్యాచ్‌కీ స్టేడియానికి వచ్చేవారు. కానీ బ్యాంక్ కుంభకోణం ఆరోపణల తర్వాత విజయ్ మాల్యా తన కుటుంబంతో సహా భారతదేశం విడిచి పారిపోయారు. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పుడు విజయ్ మాల్యా ఆర్‌సీబీ జట్టు యజమానిగా ఉండేవారు. కానీ ఇప్పుడు ఈ జట్టు యజమాన్యంలో ఆయనకు ఎటువంటి వాటా లేదు. 18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ తమ తొలి టైటిల్‌ను గెలుచుకుంది. నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించారు.

# మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో స్మృతి మంధాన

తాజా ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్ విడుదలలో భారత్‌కు చెందిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానం నిలుపుకోవడంలో విజయవంతమైంది. ఆమె ఇప్పటికీ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇదే సమయంలో, ఇంగ్లాండ్‌కు చెందిన వికెట్ కీపర్-బ్యాటర్ అమీ జోన్స్ అత్యుత్తమ ఫామ్‌లో ఉండటంతో తన ర్యాంకింగ్స్‌ను క్షణాల్లో మార్చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత సెంచరీలతో మెరిసిన జోన్స్, %Xజజ% మహిళల %హణX% బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఏడవ స్థానానికి చేరుకుంది. అయితే ఇది తాత్కాలికం కాకుండా, రెండవ వన్డేలో 98 బంతుల్లో 129 పరుగులు చేసిన ఆమె, తన స్థిరతతో ప్రస్తుతం నాలుగో స్థానానికి చేరి 689 రేటింగ్ పాయింట్లను సొంతం చేసుకుంది. ఈ స్థాయికి చేరుకోవడం ద్వారా జోన్స్, లారా వోల్వార్డ్, స్మృతి మంధాన, నాట్ స్కైవర్-బ్రంట్‌లుగా పేరొందిన అగ్ర శ్రేణి త్రయానికి సమీప పోటీదారిగా నిలిచింది.ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను అజేయంగా ముగించడంలో అమీ జోన్స్ కీలక పాత్ర పోషించింది. అదే జోష్‌ను టీ20 సిరీస్‌కి కూడా తీసుకెళ్లి, ఆ సిరీస్‌ను 3-0 తేడాతో గెలుచుకోవడంలో వారు సమర్థత చూపారు. జోన్స్ ఫామ్‌తో పాటు బౌలింగ్ విభాగంలో కేట్ క్రాస్ కూడా అదరగొట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆమె మొత్తం మూడు వికెట్లు తీసింది. ముఖ్యంగా చివరి వన్డేలో 1/15తో అద్భుత ఆర్థికంగా బౌలింగ్ చేసి టీమ్ విజయంలో తనవంతు పాత్ర పోషించింది. ఈ ప్రదర్శన వల్ల ఆమె %Xజజ% మహిళల %హణX% బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానానికి చేరుకుంది.ఇప్పుడు రాబోయే భారత పర్యటన నేపథ్యంలో, అమీ జోన్స్, కేట్ క్రాస్‌లు తమ మెరుగైన ప్రదర్శనలతో ర్యాంకింగ్స్‌లో మరింత ఎత్తుకు చేరే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తంగా, ప్రస్తుతం మహిళల వన్డే క్రికెట్‌లో ర్యాంకింగ్స్ పోటీ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. లారా వోల్వార్డ్, మంధాన, నాట్ స్కైవర్‌లు టాప్‌లో కొనసాగుతుండగా, అమీ జోన్స్ తమ దూకుడు ప్రదర్శనతో అదే స్థాయికి చేరేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.






# చలరేగిన దక్షిణాఫ్రికా బౌలర్లు

## 4 వికెట్లు కోల్పోయి ఆస్ట్రేలియా

దక్షిణాఫ్రికా జట్టు 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను అద్భుతంగా ప్రారంభించింది. లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో బుధవారం, జూన్ 11న ఫైనల్ మ్యాచ్‌లో ఉదయం సెషన్‌లోనే ఆస్ట్రేలియా టాపార్డర్ బ్యాటర్లు ఔటయ్యారు. సఫారీ పేసర్లు మార్కో జాన్సన్, కగిసో రబాడ బంతులకు ఆసీస్ బ్యాటర్ల వద్ద సమాధానం లేకుండా పోయింది. ఆస్ట్రేలియా తొలి సెషన్లోనే నలుగురు స్టార్ బ్యాటర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఆస్ట్రేలియా ప్రస్తుతం లంచ్ సమయానికి 67/4 స్కోరుతో ఉంది. లంచ్ అనంతరం



మొదటి రోజు ఆట కొనసాగుతోంది. ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్లు ఆస్ట్రేలియా టాపార్డర్ ను సఫారీ పేసర్లు ఓ ఆటాడుకున్నారు. మొదట ఉస్మాన్ ఖవాజా (0) డకౌట్ అయ్యాడు. 20 బంతులాడిన ఖవాజా సఫారీ పేసర్ రబాడ బౌలింగ్ లో ఔటయ్యాడు. వన్ డౌన్ బ్యాటర్ కామెరాన్ గ్రీన్ (4)ను సైతం రబాడ పెవిలియన్ బాట పట్టించాడు. మార్నస్ లాబుషేన్ (17), స్టీవ్ స్మిత్ ఆసీస్ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ మార్కో జాన్సన్ బౌలింగ్ లో లబుషేన్ ఆడిన బంతిని కీపర్ వీరిన్నే అదుకోవడంతో నిరాశగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికాకు తలనొప్పిగా మారతాడనుకున్న ట్రావిస్ హెడ్ (11) ను సైతం జాన్సన్ ఔట్ చేశాడు. హెడ్ ఆడిన బంతిని కీపర్ క్యాచ్ అందుకోవడంతో ఆసీస్ 4వ వికెట్ సైతం కోల్పోయింది. లంచ్ సమయానికి ఆస్ట్రేలియా 23.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసింది. క్రీజులో స్టీవ్ స్మిత్ (37), వెబ్‌స్టర్ (0) ఉన్నారు.

# ఆర్సీబీ ఫ్రాంచైజీలో వాటాను అమ్ముతారని జోరుగా ప్రచారం

## వార్తలపై బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ ఆరా..

తమ ఫ్రాంచైజీని అమ్మేస్తురంటూ వస్తున్న ఊహాగానాలపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్మెంట్ స్పందించింది. తాజాగా బీఎస్సీ స్టాక్ ఎక్సచేంజీకి రాసిన లేఖలో దీనిపై స్పష్టత నిచ్చింది. నిజానికి ఇటీవల ఆర్సీబీ ఫ్రాంచైజీ టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఈనెల 3న తొలి టైటిల్ గెలిచి, 18 ఏళ్ల కలను సాకరం చేసుకున్న ఈ జట్టుకు ఆ తర్వాత రోజే షాక్ ఎదురైంది.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పరిసరాలలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, పదుల సంఖ్యలో అభిమానులు గాయపడ్డారు. అలాగే ఈ దుర్ఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక ప్రభుత్వం ఫ్రాంచైజీ అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్ఏపై కూడా కేసులు నమోదు చేసి పలు అరెస్టులు చేసింది. ఈ నేపథ్యంలో ఫ్రాంచైజీలో వాటాను అమ్మడానికి మేనేజ్మెంట్ సిద్ధమైందనే వార్తలు హల్చల్ చేశాయి. ఇన్నాళ్లు అందని ద్రాక్షలా ఉన్న టైటిల్ దక్కడంతోపాటు వివాదాల నుంచి బయట పడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తాజాగా ఆర్సీబీ మేనేజ్మెంట్ దీనికి ఫుల్ స్టాప్ పెట్టింది. ఇక ఆర్సీబీ అమ్మకం



వార్తలతో ఆర్సీబీ యాజమాన్యానికి చెందని కంపెనీల షేరు మూడు శాతం ఎగబాకింది. దీంతో రంగంలోకి దిగిన బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ అమ్మకానిపై వివరణ కోరింది. దీనికి జవాబిచ్చిన యాజమాన్యం.. తమకు ఇప్పట్లో ఆర్సీబీని అమ్మే ఉద్దేశం లేదని, ఇవన్నీ పుకార్లేనని స్పష్టం చేసింది. దీంతో ఆర్సీబీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఐపీఎల్‌ను ప్రారంభ ఎనిమిది జట్లలో ఆర్‌సీబీ ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆర్సీబీ యాజమాని అయిన యునైటెడ్ స్పిరిట్స్‌ను విజయ్ మాల్యా సొంతం చేసుకున్నారు. యునైటెడ్ స్పిరిట్స్‌ను బ్రిటిష్‌కు చెందిన డియాజియో కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఆర్‌సీబీ యాజమాన్యం డియాజియోకు వెళ్లింది. 2008 నుంచి ఐపీఎల్ ఆడుతున్న రాయల్ ఛాలెంజర్స్ ఈ ఏడాది తొలిసారి టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో ఆ జట్టు అభిమానుల సంబరాలు అంబరాన్ని అంటాయి. అయితే అంతలోనే అనేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఇక బెంగళూరు తొక్కిసలాటపై ఐపీఎల్ మాజీ కమిషనర్ లలిత్ మోదీ విచారం వ్యక్తం చేశాడు. అలాంటి దుర్ఘటన జరిగి ఉండకుండా చర్యలు తీసుకునే ఉంటే బాగుండేనని వ్యాఖ్యానించాడు. బెంగళూరు తొక్కిసలాటలో అన్ని రంగాల వైఫల్యం కనిపిస్తోందని మోదీ వ్యాఖ్యానించాడు. ప్రభుత్వ అధికారులతోపాటు టీమ్ మేనేజ్మెంట్ సరిగ్గా ఏర్పాట్లు చేయకుండానే ఇంత భారీ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం సరికాదని తెలిపాడు. ఇలాంటివి అవాయిడ్ చేస్తే బాగుండేనని పేర్కొన్నాడు. నిజానికి ఉత్సవ వేడుకలను ఆదివారానికి షిఫ్ట్ చేయాలని పోలీసులు సూచించినా, విదేశీ ప్లేయర్లు అందుబాటులో ఉండరంటూ హడావిడిగా ఫ్రాంచైజీ యాజమాన్యం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

# కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న "తమ్ముడు" చిత్రాన్ని థియేటర్స్ లో ఎంజాయ్ చేస్తారు

## ఈ జానర్ లో "తమ్ముడు" మూవీని ఒక రిఫరెన్స్ గా చెప్పుకుంటారు – ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో నిర్మాత దిల్ రాజు

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో ఘనంగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో

ఎడిటర్ ప్రవీణ్ పూడి మాట్లాడుతూ – దిల్ రాజు గారి బ్యానర్ లో అద్భుతమైన చిత్రాలకు పనిచేసే అవకాశం లభించింది. తమ్ముడు చిత్రాన్ని శ్రీరామ్ వేణు గారు చాలా కొత్తగా స్క్రీన్ మీద ప్రెజెంట్ చేశారు. హీరో నితిన్, ఇతర నటీనటుల పర్ ఫార్మెన్స్ చాలా బాగుంది. తమ్ముడు సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

సినిమాటోగ్రాఫర్ కేవీ గుహన్ మాట్లాడుతూ – శ్రీరామ్ వేణుతో ఎంసీఏ, వకీల్ సాబ్ మూవీస్ కు వర్క్ చేశాను. తమ్ముడు మూవీ ఒక సర్ ప్రైజింగ్ ఫిల్మ్. శ్రీరామ్ వేణు ఒక సర్ ప్రైజింగ్ సబ్జెక్ట్ ను మీకు చూపించబోతున్నాడు. ట్రైలర్ మీకు నచ్చిందని భావిస్తున్నా. తమ్ముడు సినిమా ప్రేక్షకులందరికీ రీచ్ కావాలి. అన్నారు.

బేబి దిత్య మాట్లాడుతూ – ఈ మూవీలో నా క్యారెక్టర్ పేరు దిత్య. సెట్ లో వీళ్లందరితో కలిసి వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. అందరూ నన్ను బాగా చూసుకున్నారు. బాగా



చూసుకోవడం అంటే చాక్లెట్స్ ఇవ్వడం కాదు. నాతో మాట్లాడటం, ఆడుకోవడం చేశారు. నితిన్ గారు ఫన్ గా ఉండేవారు. అన్నారు

హీరోయిన్ సప్తమి గౌడ మాట్లాడుతూ – తమ్ముడు మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. ఈ చిత్రంలో ఫస్ట్ కాస్టింగ్ చేసింది నన్నే. తమ్ముడు మూవీలో రత్న అనే క్యారెక్టర్ చేశాను. నితిన్, లయ, వర్ష, స్వసిక..ఇలా వీళ్లందరూ బాగా పర్ ఫార్మ్ చేశారు. నాకు వాళ్లతో ఎక్కువగా సీన్స్ ఉండవు. ఎందుకు అనేది మూవీలో చూడండి. డానీ ఒక క్యారెక్టర్ నాతో పాటు ఉంటుంది. అజనీష్ లోకనాథ్ గారి మ్యూజిక్ లో నేను చేసిన థర్డ్ ఫిల్మ్ ఇది. ట్రైలర్ లో మీరు బీజీఎం ఎంత బాగుందో విని ఉంటారు. తమ్ముడు మూవీ తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. అన్నారు.

నటి స్వసిక విజయన్ మాట్లాడుతూ – తమ్ముడు మూవీలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఫీలవుతున్నాయి. నేను కెరీర్ లో బిగినింగ్ లో ఉన్నాను. ఇలాంటి టైమ్ లో మంచి రోల్ దొరకడం సంతోషంగా ఉంది. అందుకు నిర్మాత దిల్ రాజు గారికి, డైరెక్టర్ శ్రీరామ్ వేణు గారికి థ్యాంక్స్ చెబుతున్నా. తమ్ముడు మూవీలో టాలెంటెడ్ కాస్టింగ్ తో నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక విజువల్ ట్రీట్ లా ఉంటుంది. జూలై 4న తమ్ముడు మూవీని థియేటర్స్ లో చూడండి. అన్నారు.

నటి లయ మాట్లాడుతూ – నేను సినిమా ఇండస్ట్రీ నుంచి విరామం తీసుకుని 20 ఏళ్లవుతోంది. తమ్ముడు మూవీతో తిరిగి నా నట ప్రయాణం మొదలుపెట్టాను. సొంతింటికి తిరిగి వచ్చిన అనుభూతి కలుగుతోంది. బ్రేక్ తర్వాత ఇండస్ట్రీకి రావాలనుకున్నపుడు సందేహాలు, భయాలు ఉండేవి. ఈ సినిమా టీమ్ నాలో ఆ భయాన్నిపోగొట్టి నమ్మకాన్ని కలిగించారు. శ్రీరామ్ వేణు గారు నాతో 2 రోజులు ఫొటో షూట్ చేయించి ఈ మూవీకి తీసుకున్నారు. అలాగే ఎంతోమంది ఆర్టిస్టులకు అవకాశాలు ఇస్తున్న దిల్ రాజు గారి బ్యానర్ తో నేను తిరిగి చిత్ర పరిశ్రమకు రావడం హ్యాపీగా ఉంది. మా ఆన్ స్క్రీన్ తమ్ముడు నితిన్ తో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. నేను తిరిగి ఇండస్ట్రీకి వచ్చానంటే అందుకు నా భర్త, పిల్లల సహకారం ఎంతో ఉంది. నేను ఇప్పటిదాకా చేయాలనుకున్న పాత్రలు, సినిమాలు చేసే అవకాశం మరోసారి టాలీవుడ్ కల్పించింది. తమ్ముడు సినిమా తప్పకుండా విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం మా అందరిలో ఉంది. అన్నారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ – మా సంస్థలో సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ తర్వాత తమ్ముడు మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడెప్పుడు అనౌన్స్ చేద్దామా అని ఎదురుచూశాం. ఈ సినిమా కోసం డైరెక్టర్ శ్రీరామ్ వేణు నాలుగేళ్లు కష్టపడ్డాడు. ఈ కథ అనుకున్నపుడే విజువల్, సౌండింగ్ కొత్తగా ఉండేలా డిజైన్ చేస్తానని శ్రీరామ్ చెప్పాడు. అన్నట్లుగానే చాలా కష్టపడి చేశాడు. ఈ సినిమా ముద్దుల మామయ్యలా ఉంటుందా అని మన మీడియా మిత్రులు అడుగుతున్నారు. ఇది అక్కా తమ్ముడి మధ్య జరిగే కథ అయితే కొత్త కాన్సెప్ట్ మూవీ. దీనికి రిఫరెన్స్ లేదు. ట్రైలర్ చూశారు. మీ అందరి నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. రేపు థియేటర్ లోనూ ఇదే రెస్పాన్స్ వస్తుందని, తమ్ముడు మూవీనే ఒక రిఫరెన్స్ గా ఉంటుందని నమ్ముతున్నాం. సిస్టర్ క్యారెక్టర్ ఎవరు అనుకున్నప్పుడు శ్రీరామ్ వేణు యూఎస్ లో ఉన్న లయ గారిని అప్రోచ్ అయి, స్క్రిప్ట్ చెప్పి ఒప్పించాడు. లయ గారు మా సంస్థ ద్వారా మళ్లీ ఇండస్ట్రీకి రావడం హ్యాపీగా ఉంది. కాంతార తర్వాత సప్తమి గౌడను మంచి క్యారెక్టర్ కు సెలెక్ట్ చేశాడు వేణు. నితిన్ కు తమ్ముడు మూవీ చాలా ఇంపార్టెంట్. ట్రైలర్ బాగుందంటూ మన మీడియా మిత్రుల నుంచి ఫోన్స్ , మెసేజెస్ వస్తున్నాయి. మేము ఎగ్జామ్ రాశాం. జూలై 4 న రిజల్ట్ కోసం వెయిట్ చేస్తున్నాం. తప్పకుండా మా మూవీ ఆడియెన్స్ కు నచ్చుతుందని నమ్ముతున్నాం. ఈ రోజు ప్రేక్షకుల్ని థియేటర్స్ కు తీసుకురావడం కష్టంగా ఉంది. మా ట్రైలర్ నచ్చింది కాబట్టి మీడియా మిత్రులు మా మూవీకి బాగా ప్రచారం కల్పించారు. గత ఆరు నెలల్లో నాలుగైదు సినిమాలు మాత్రమే ఆదరణ పొందాయంటే థియేట్రికల్ గా పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మా డైరెక్టర్, హీరో, ఇతర టీమ్ అంతా ఒక మంచి మూవీ చేసేందుకు కష్టపడ్డారు. థియేట్రికల్ గా ఎంజాయ్ చేయాల్సిన సినిమా తమ్ముడు. మీరు తప్పకుండా మూవీని ఎంజాయ్ చేస్తారు. తమ్ముడు మేకింగ్ టైమ్ లో టెక్నికల్ గా క్వాలిటీ కోసం ఎక్కువ రోజులు షూటింగ్ చేయాల్సివచ్చింది. వేణును పిలిచి అడిగితే ఈ సినిమాకు విజువల్, సౌండ్ క్వాలిటీగా చేస్తున్నామని అన్నాడు. బడ్జెట్ గురించి చెప్పగానే, నేను ఇప్పటినుంచి ఒక్క రూపాయి కూడా డ్రా చేయను అన్నాడు, అలాగే నితిన్ కు ఫోన్ చేసి పరిస్థితి చెబితే రాజు గారు మీరు ఎంత పంపిస్తారో పంపించండి నా రెమ్యునరేషన్ గురించి పెద్దగా డిమాండ్ చేయను అన్నారు. ప్రొడ్యూసర్ పరిస్థితి తెలుసుకుని డైరెక్టర్, హీరో ఇలా సపోర్ట్ చేయడం గొప్ప విషయం. ఇది ఇండస్ట్రీలో కొత్త ఒరవడిని తీసుకురావాలి. సినిమా సక్సెస్ అయితే అందరి రెమ్యునరేషన్స్ పెరుగుతాయి. కానీ ఫ్లాప్ వస్తే నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నష్టపోతాడు. తమ్ముడు మూవీ ట్రైలర్ కు జెన్యూన్ గా ఎన్ని వ్యూస్ వస్తాయో అంతే చెప్పాలనుకున్నాం. సినిమా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. తెలుగు సినిమా నెంబర్ 1 పొజిషన్ లో ఉంది. ఈ పొజిషన్ ను కాపాడాలంటే అందరం కష్టపడాలి. ప్రతి సినిమాను జెన్యూన్ గా ఆడియెన్స్ ముందుకు తీసుకెళ్లాలి. అందుకు మీడియా మిత్రుల సపోర్ట్ కూడా కావాలి. అన్నారు.

దర్శకుడు శ్రీరామ్ వేణు మాట్లాడుతూ – తమ్ముడు మూవీ ట్రైలర్ కు మీ దగ్గర నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఆనందంగా ఉంది.
నేను మాట్లాడాల్సింది అంతా స్క్రీన్ మీద ట్రైలర్ లో చూశారు. ఇప్పటినుంచి మా మూవీ గురించి మీరు ఏం చెబుతారో వినాలని ఎదురుచూస్తున్నా. తమ్ముడు కథను కొందరు హీరోలకు చెబితే రిజెక్ట్ చేశారు.
కానీ నితిన్ ఈ కథలోని ఎమోషన్ అర్థం చేసుకుని నాకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారు. రేపు తమ్ముడు సినిమా సాధించబోయే సక్సెస్ కు క్రెడిట్ ను దిల్ రాజు గారికి, నితిన్ కు, లయ గారికి, నా ఇతర టీమ్ అందరికీ ఇస్తాను. ఈ సినిమాకు షెడ్యూల్, డేట్స్, వెదర్ ఇష్యూస్ వచ్చాయి. అందుకే కొంత లేట్ అయ్యింది. తమ్ముడు పక్కా ఔట్ అండ్ ఔట్ కమర్షియల్ మూవీ. అయితే ఇందులో కొత్త స్క్రీన్ ప్లే చూస్తారు. ఐకాన్ కథ వేరు, ఇది వేరు. మా మదర్, సిస్టర్, డాటర్, వైఫ్..ఇలా నా లైఫ్ లో ప్రేమించే వుమెన్ ఉన్నారు. అందుకే నా ఎమోషన్స్ అన్నీ వాళ్లతోనే ఉంటాయి. నా మూవీస్ లోనూ అదే రిఫ్లెక్ట్ అవుతుంటుంది. తన కోసం కాకుండా సినిమా కోసం ఆలోచించే హీరో నితిన్. పవన్ గారి తర్వాత అలాంటి క్వాలిటీ నితిన్ లో చూశాను. నితిన్, నేను, రాజు గారు పవన్ గారి ఫ్యాన్స్. ఆయన అభిమానులుగా మా మూవీకి తమ్ముడు టైటిల్ పెట్టుకున్నాం. అన్నారు.

హీరో నితిన్ మాట్లాడుతూ – తమ్ముడు మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాం. ఈ సినిమాకు లయ గారు చాలా ఇంపార్టెంట్. ఆమె చాలా బాగా పర్ ఫార్మ్ చేశారు. అలాగే సప్తమి గౌడ ఈ చిత్రంలో కీ రోల్ చేశారు. స్వసిక చూడ్డానికి సాఫ్ట్ గా ఉంది గానీ ఈ మూవీలో ఆమె క్యారెక్టర్ సర్ ప్రైజ్ చేస్తుంది. నా ఎడిటర్ ప్రవీణ్ పూడి, మా డీవోపీ గుహన్ గారు, అజనీష్ గారు సూపర్బ్ గా ఔట్ పుట్ ఇచ్చారు. మా డైరెక్టర్ వేణు గారు నాలుగేళ్లు ఈ చిత్రం కోసం కష్టపడ్డారు. ఎక్కువగా ఫారెస్ట్ లో షూట్ చేశాం. నా కెరీర్ బిగినింగ్ లో దిల్ సినిమాకు రాజు గారు హయ్యెస్ట్ బడ్జెట్ పెట్టారు. అప్పట్లో సెట్ సాంగ్ కోసం 60 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఆ సినిమా మంచి హిట్ అయ్యింది. మళ్లీ తమ్ముడు మూవీకి నా కెరీర్ లోనే హయ్యెస్ట్ బడ్జెట్ ఖర్చు చేశారు. జూలై 4న మా మూవీ పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.



## సూర్య, వెంకీ అట్లూరి కలయికలో సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం #Suriya46 షూటింగ్ ప్రారంభం

వైవిధ్యమైన పాత్రలు, చిత్రాలతో వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన తమిళ అగ్ర కథానాయకుడు సూర్య, తన తదుపరి చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో చేస్తున్నారు. సూర్య 46వ చిత్రంగా రూపొందుతోన్న ఈ ప్రాజెక్ట్ ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్ఠాత్మక ద్విభాషా చిత్ర షూటింగ్ ను నేడు ప్రారంభించారు.

ప్రతిభావంతులు సూర్య, వెంకీ అట్లూరి మొదటిసారి చేతులు కలపడంతో.. కేవలం ప్రకటనతోనే తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అందరూ ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అందరి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా "వేడుక, భావోద్వేగం మరియు వినోదం వైపు తొలి అడుగు" అంటూ సూర్య ముందుకి అడుగు వేస్తున్న అద్భుతమైన పోస్టర్ ను చిత్ర బృందం పంచుకుంది.

తమిళ కథానాయకుడు అయినప్పటికీ పలు సంవత్సరాల నుంచి తెలుగు ప్రేక్షకుల ప్రేమను కూడా పొందుతున్న సూర్య.. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.33 తో తమిళ మరియు తెలుగు అభిమానులను మరింతగా అలరించడానికి సిద్ధమవుతున్నారు. మొదటి నుంచి పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ఎప్పటికప్పుడు సృజనాత్మక సరిహద్దులను చెరిపేస్తున్న సూర్య.. ఇప్పుడు 'సూర్య 46'తో మరో వైవిధ్యభరితమైన చిత్రాన్ని అందించబోతున్నారు.

లోతైన భావోద్వేగాలను, వాణిజ్య అంశాలను మిళితం చేస్తూ ప్రస్తుత తరంలో గొప్ప కథకులతో ఒకరిగా పేరు పొందారు దర్శకుడు వెంకీ అట్లూరి. గత రెండు చిత్రాలు సార్(వాతి), లక్కీ భాస్కర్ ఘన విజయాలను సాధించి.. దర్శకుడిగా వెంకీ అట్లూరి స్థాయిని మరింత పెంచాయి. సార్, లక్కీ భాస్కర్ తరహాలోనే మరో గొప్ప కథను అందించబోతున్నారు వెంకీ అట్లూరి.

'సూర్య 46'పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. 'ప్రేమలు'తో ఆకట్టుకున్న యువ సంచలనం మమిత బైజు కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో రవీనా టాండన్ తెలుగు సినీ పరిశ్రమకు తిరిగి వస్తున్నారు. రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సార్(వాతి), లక్కీ భాస్కర్ చిత్రాలతో తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన జి.వి. ప్రకాష్ కుమార్.. మరోసారి వెంకీ అట్లూరితో చేతులు కలిపి, తన సంగీతంతో మాయ చేయబోతున్నారు.

ఈ చిత్ర కోసం ప్రతిభగల సాంకేతిక బృందం పని చేస్తోంది. ఛాయాగ్రాహకుడిగా నిమిష్ రవి, కళా దర్శకుడిగా బంగ్లాన్ వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అద్భుతమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలను ఖాతాలో వేసుకుంటున్న నిబద్ధత గల నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాని 2026 వేసవిలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'కుబేర' నుంచి రష్మిక మందన్న నటించిన థర్డ్ సింగల్ పీ పీ డుమ్ డుమ్ సాంగ్ రిలీజ్

ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల 'కుబేర' సినిమా ప్రమోషన్స్ పాన్-ఇండియా స్థాయిలో జరుగుతున్నాయి. మూవీ టీం వివిధ నగరాల్లో పర్యటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రమోషన్లలో భాగంగా, ఈ సినిమా నుండి థర్డ్ సింగిల్ పీ పీ డుమ్ డుమ్ నిన్న ముంబైలో గ్రాండ్ గా లాంచ్ చేశారు. ఈ ట్రాక్‌ను ఈరోజు అఫీషియల్ గా పబ్లిక్ కి రిలీజ్ చేశారు.

రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పెప్పీ బీట్స్ తో ఈ ట్రాక్‌ను అద్భుతంగా కంపోజ్ చేశారు. ఈ కంపోజిషన్ సింగిల్ లైఫ్ ని ప్రజెంట్ చేస్తోంది. ఈ పాట రష్మిక మందన్న పాత్ర చుట్టూ చిత్రీకరించారు. ఆమె గర్ల్స్ హాస్టల్‌లో తన గ్యాంగ్‌తో కలిసి 'సింగిల్‌గా ఉండటమే హాయిగా జీవించడానికే మార్గం' అనే సందేశాన్ని చెప్పడం అలరించింది.



చైతన్య పింగళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఇంద్రావతి చౌహాన్ తన వాయిస్‌తో పాటకు జీవం పోసింది. రష్మిక తన పాత్రలో ఒదిగిపోయింది. పెళ్లికి ఒత్తిడి చేసేవారి మాటలతో ప్రభావితం కాకుండా ఉండే ప్రతి అమ్మాయి స్ఫూర్తిని ప్రజెంట్ చేసింది.కుబేర లో ప్రతి పాట డిఫరెంట్ గా ఉంటూ కథ నేపథ్యాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. దేవీ శ్రీ ప్రసాద్ సూపర్ హిట్ ఆల్బం అందించారు. ఈ చిత్రానికి తగిన భావోద్వేగాలు, జోనర్‌కు తగ్గట్టు పాటలు రూపొందించి, కథను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లేలా చేశారు.ఈ చిత్రంలో జిమ్ సర్బ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ LLP,అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మించిన ఈ చిత్రం జూన్ 20న థియేటర్లలోకి వస్తోంది.

## మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి & అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాలు' సోల్ ఫుల్ సెకండ్ సింగిల్ పరిచయమిలా సాంగ్ రిలీజ్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్



మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'అందమా అందమా' చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ రోజు సెకండ్ సింగిల్ పరిచయమిలా సాంగ్ ని రిలీజ్ చేశారు మేకర్స్.

సోల్ ఫుల్ నెంబర్స్ కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక బ్యూటీఫుల్ మెలోడీగా స్వరపరిచారు. వనమాలి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. వెటరన్ సింగర్ కేఎస్ మెలోడీస్ వాయిస్ ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసింది. ఆమె మాగ్నటిక్ వాయిస్ తో సాంగ్ నెక్స్ట్ కి వెళ్ళింది. సాంగ్ లో విజువల్స్ చాలా ప్లజెంట్ గా వున్నాయి. నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతమైన కథనంతో ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది.

## ఘనంగా ఫీల్ గుడ్ ఫ్యామిలీ డ్రామా మూవీ "పా పా" ట్రైలర్ లాంఛ్, ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న సినిమా

కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన తమిళ బ్లాక్ బస్టర్ మూవీ "డాడా" తెలుగు ప్రేక్షకుల ముందుకు "పా పా" పేరుతో వస్తోంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. "పా పా" చిత్రాన్ని జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం నటసింహం బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా "పా పా" చిత్ర ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో

దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ – ఇప్పుడే "పా పా" మూవీ ట్రైలర్ చూశాను. చాలా బాగుంది. ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి. కొత్త ప్రొడ్యూసర్ నీరజ కోట గారికి "పా పా" చిత్రంతో ఘన విజయం దక్కాలి. సురేష్ కొండేటి ఏ సినిమా సక్సెస్ అవుతుందో బాగా గెస్ చేయగలడు. ఈ రోజు బర్త్ డే జరుపుకుంటున్న బాలకృష్ణ గారికి శుభాకాంక్షలు చెబుతున్నాం. అఖండ 2 టీజర్ చూశాను. ఫ్యాన్స్ కు పండగ అప్పుడే మొదలైన ఫీలింగ్ కలిగింది. అన్నారు.

దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ – మా సురేష్ కొండేటి ఎన్నో తమిళ మూవీస్ ను తెలుగులోకి తీసుకొచ్చారు. బడ్జెట్ లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. "డా డా " సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో "పా పా" పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్ ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోట గారికి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా. మా నటసింహం బాలకృష్ణ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అన్నారు.



ప్రొడ్యూసర్ నీరజ కోట మాట్లాడుతూ – మా జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ మీద చేస్తున్న ఫస్ట్ మూవీ "పా పా". ఈ చిత్రం తమిళంలో"డా డా " పేరుతో రిలీజై ఘన విజయాన్ని సాధించింది. అలాంటి విజయమే తెలుగు ప్రేక్షకులు కూడా మాకు అందిస్తారని కోరుకుంటున్నా. ఈ రోజు మా మూవీ ట్రైలర్ లాంఛ్ కు వచ్చి సపోర్ట్ అందించిన డైరెక్టర్స్ కోదండ రామిరెడ్డి గారికి, బి. గోపాల్ గారికి థ్యాంక్స్. అన్నారు.

ప్రొడ్యూసర్ నీరజ కోట భర్త శశికాంత్ మాట్లాడుతూ – మనుషులుగా మనం ఎంత ఆధునిక జీవితాన్ని సాగిస్తున్నా మనలోని హ్యూమన్ ఎమోషన్స్, విలువలు మారవు. అవి అలాగే ఉంటాయని చెప్పే చిత్రమిది. మేము ఈ చిత్రాన్ని తీసుకున్నాక...ఇండస్ట్రీలోని కొందరు పెద్ద మనుషుల నుంచి తమకు సినిమా ఇవ్వమని ఒత్తిడి చేశారు. ఆ ప్రెజర్ ను మాటల్లో చెప్పలేము. ఈ సినిమాను రీమేక్ చేయాలనే ఆలోచన కూడా చేశాం. అయితే రీమేక్ చేస్తే ఒరిజినల్ మూవీలోని ఎమోషన్స్ పండవు అనిపించింది. ఒక మంచి హ్యూమన్ వ్యాల్యూస్, ఎమోషన్స్ ఉన్న చిత్రం "పా పా" అనేది మీడియా మిత్రులు ప్రేక్షకులకు తెలియజెప్పాలని కోరుతున్నా. అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756